ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 02, జులై 2024 16 పేజీలు



## మొక్కలు నాటడంలో అధికారులకి బాధ్యత లేకుండా పోయింది

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

16లో...



2వ పేజీలో...

# మధిరలో ఐటి హబ్ ఏర్పాటు చేస్తా

త్వరలోనే ఇండస్ట్రియల్‌పార్క్‌కు భూమిపూజ

వస్తు ఉత్పత్తి, మార్కెటింగ్

ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశం

'ఇందిరా'డైరీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం

డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క

























# మధిరలో ఐటి హబ్ ఏర్పాటు చేస్తా

మధిర,జూలై1ప్రభాతవార్త

మధిర నియోజకవర్గంలో ఉన్న ఐటి ఉద్యోగులు, విద్యార్థులకు ఉపయోగయుక్తంగా ఉండే విధంగా మధిర నియోజకవర్గ కేంద్రంలో 'ఐటిహబ్' ను ఏర్పాటుచేయనున్నట్లు డిప్యూటీ సిఎం, మధిర శాసనసభ్యుడు మల్లుభట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం మధిరలోని క్యాంపుకార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. మధిర నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం లక్ష్యంలో బాగంగా మధిర నియోజకవర్గం గత వైభావాన్ని తిరిగి పొందేవిధంగా నిర్ధేశిత ప్రణాళికతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. మధిర ప్రాంతంలో ఉన్న ఉన్నత విద్యావంతులు, ప్రత్యేకించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఐటివిద్యనుఅభ్యసిస్తూ ఉపాధి అవకాశాల కోసం యత్నించే వారికోసం ఐటిహబ్ను ఏర్పాటుచేయాలన్న సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. దీనికి సంబందించి స్థలసేకరణను చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే మధిర మండల పరిధిలోని యండపల్లి రెవెన్యూలో సుమారు 89.5ఎకరాల్లో ఇండస్ట్రియల్పార్క్ను ఏర్పాటుచేసేదిశ గా స్థల కేటాయింపుతో పాటు అవసరమైన చర్యలు పూర్తయ్యాయని త్వరలోనే ఈపార్క్కు భూమిపూజ చేయనున్నానని భట్టివిక్రమార్క తెలిపారు. ఈపార్క్ ద్వారా ఔత్సాహికులైన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడం ద్వారా ఈప్రాంతంలో నిరుద్యోగయువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఇక్కడ పరిశ్రమలను నెలకొల్పేందుకుగాను తొలుత స్థానికులకు, ఆతరువాత ఇతర ప్రాంతాలకు చెందిన వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవసరమైన మౌళిక సదుపాయాలను ప్రభుత్వంద్వారా కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే మధిర పట్టణంలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుతో పాటు ప్రభుత్వ జూనియర్కళాశాల, డిగ్రీకళాశాల భవనాలను అవసరమైన మేరకు ఆధునిక మౌళిక వసతులతో నిర్మాణాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. మధిర పట్టణాన్ని సుందరీకరించడం, అంతర్గతరహదారుల విస్తరణ అంశాలపై ప్రత్యేకదృషితో ఉన్నట్లు తెలిపిన ఆయన అంబేద్కర్సెంటర్ నుండి రాయపట్నం సెంటర్మీదుగా శివాలయం మీదుగా మడుపల్లి వరకు రహదారి పనులను స్థానికుల సమ్మతితో చేపట్టేందుకు సిద్దంగా ఉన్నట్లు భట్టివిక్రమార్క తెలిపారు. మధిర పట్టణం లో ఉన్న వర్తకవ్యాపారవర్గాలకు ప్రయోజనం చేకూరే విధంగా, ఈప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వ్యవసాయాధారిత ఉత్పత్తుల తయారీకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వంద్వారా తోడ్పాటునందించేందుకు సిద్దంగా ఉన్నామ న్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు వారు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ది పనులను చేపట్టేందుకు తాను సిద్దంగా ఉన్నట్లు డిప్యూటీసిఎం తెలిపారు.

'ఇందిర'డైరీ ఏర్పాటు పనులు వేగవంతం : నియోజకవర్గ పరిధిలోని మహిళల సాధికారత, ఆర్ధిక స్వావలంభన లక్ష్యంగా నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఇందిరాడైరీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు లబ్దిచేకూర్చడం తోపాటు పాలు, పాల ఉత్పత్తులకు కేంద్రంగా ఇందిరాడైరీని మార్చేందుకు కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చిన్నారులకు అభయహస్తం అందించాలి

## పోలీస్ కమీషనర్ సునీల్దత్

క్రైం ఖమ్మం, జులై 1, ప్రభాతవార్త:



కుటుంబ ఆదరణ కరువై, తల్లిదండ్రులకు దూరమైన చిన్నారులకు అభయహస్తం అందించాలని పోలీస్ కమీషనర్ సునీల్దత్ అన్నారు. అపరేషన్ముస్కాన్-10 కార్యక్రమంలో భాగంగా ఉమెన్ సెఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమీషనర్ సోమవారం ప్రారంభించారు. పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ జులై 1 నుంచి నెలపాటు జరిగే కార్యక్రమంలో బాల కార్మికులు బిక్షాటన చేస్తున్న చిన్నారులను, ట్రాఫికింగ్ ద్వారా వివిధ వ్యవస్థల్లో బందీలైన వారిని గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని అన్నారు. అలాగే తల్లిదండ్రులు లేని చిన్నారులను సంరక్షణ కేంద్రాలకు తరలించి వారి బాధ్యతలను సంబంధిత విభాగాలకు అప్పగించనున్నారు. చదువుకోవాలనే తపన ఉన్నప్పటికి కుటుంబ ఆర్ధిక పరిస్థితులు సహకరించక పనివాళ్లుగా మిగిలిపోతున్న చిన్నారులను చేరదీసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ మంచి ఫలితాలను ఇస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది నుండి ఇప్పటివరకు 184 మంది చిన్నారులను రెస్క్యూ చేసి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదే విధంగా బాలలలో వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమానులపై 67మందిపై ఎఫ్ఐఆర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 18ఏళ్లలోపు తప్పిపోయిన, వదిలేసిన కార్మికులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం అందిస్తే వారిని రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలలతో బలవంతంగా బిక్షాటన చేయించిన వారిపై వెట్టిచాకిరి చేయించిన వారిపై కేసులు యధావిధిగా నమోదు చేయాలన్నారు. ఈ ఆపరేషన్లో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ విభాగం, కార్మికశాఖ, కుటుంబ ఆరోగ్య సంక్షేమశాఖ, లీగల్ సర్వీసెస్ అథారిటీ విభాగాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అర్డర్ ప్రసాద్రావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్కుమార్, ఏఆర్ ఏసిపి నర్సయ్య, సుశీల్సింగ్, ఆర్ఐ కామరాజు, ఎస్సైలు శ్రీకాంత్, సిసిఆర్బి ఏఎస్సై జ్యోతి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## జాతీయ కమిషన్ సభ్యుడు డా.పీపీ.వవా

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై1 - ప్రభాతవార్త:



పారిశుద్ధ్య కార్మికుల (సఫాయి కర్మచారి) సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సఫాయి కర్మచారి జాతీయ కమీషన్ సభ్యుడు డా.పీపీ.వవా సూచించారు. సోమవారం ఆయన జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్రాజ్ ఆయనకు స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా మొక్కలను అందజేశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సఫాయి కర్మచారి సంక్షేమానికి కృషి చేస్తున్న పలు సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ కమీషన్ సభ్యుడు డా.వవా మాట్లాడుతు సమాజం ఆరోగ్యకరంగా ఉండాలని శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సాయాన్ని, బ్యాంకు రుణాలను అందించేలా చొరవ చూపాలన్నారు. మూడునెలలకు ఒకసారి వైద్యశిబిరాన్ని నిర్వహించి నాణ్యమైన వైద్యసేవలను అందించాలన్నారు. డ్రైయిన్లను శుభ్రపరిచే కార్మికుల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు. వారి వేతనాలను పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనాలు ప్రతి ఒక్కరికి దక్కేలా చట్టాలను అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ మాట్లాడుతు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. యేటా నాలుగుసార్లు వారిక వైద్యపరీక్షలను నిర్వహించేలా ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల్లో సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు భూపతి అప్పారావు మాట్లాడుతు పారిశుద్ధ్యకార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సెప్టిక్ట్యాంక్ క్లీనింగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీవో విద్యాచందన, డీఎస్పీ రహమాన్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, జిల్లా సంక్షేమాధికారి అనసూయ, లీడ్బ్యాంక్ అధికారి రామరెడ్డి, జిల్లా కార్మిక అధికారి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## బూడిదంపాడులో తుమ్మల పర్యటన

రఘునాథపాలెం, జులై 1, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న రఘునాథపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. మండల పరిధిలోని బూడిదంపాడు గ్రామాన్ని సందర్శించి ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరపాటి వెంకటరత్నం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మలీదు జగన్, తుపాకుల ఏలగొండ స్వామి, దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, బోయినపల్లి లక్ష్మణ్గౌడ్, కొప్పెర ఉపేందర్, గోళ్లరామకృష్ణ, తుమ్మలపల్లి నరసరావు, కళ్యాణపు నరసయ్య, కన్నీటి వంశీ, సొసైటీ అధ్యక్షులు తాతా రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకు ప్రారంబోత్సవం చేసిన మేయర్

కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ మంచినీటి ట్యాంకును ప్రారంభించారు. 48 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీటి ట్యాంకును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్రాగునీరును అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. ఉపమేయర్ పాతిమాజోహర, కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్కుమార్ పాల్గొన్నారు.

## చిన్నారులకు దయాకర్రెడ్డి ఆశీర్వాదం

ఖమ్మం రూరల్, జులై 1, ప్రభాతవార్త:

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆజ్మీర ఆశోక్నాయక్ చిన్నారులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి ఆశీర్వదించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలోని వంశీకృష్ణ ఫంక్షన్హాల్లో సోమవారం ఆశోక్ నాయక్, కుమార్తె కుమారుని ఓణీల పంచకట్టు వేడుక జరిగింది. ఈ వేడుకకు హాజరైన దయాకర్రెడ్డి చిన్నారులను దీవించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్రనాయకులు అజ్మీర రాంమూర్తి నాయక్, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం, జులై 1, ప్రభాతవార్త:

జిల్లా విద్యుత్శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ ఏ సురేందర్ ఆదేశాల మేరకు మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రఘునాథపాలెం అజ్మీర ఇందిరా తెలిపారు. ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ ఉపకేంద్రాల్లో మరమ్మత్తులు దృష్టిలో పెట్టుకొని సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. 11కెవి రామన్నపేట మీద ఉన్న వినియోగదారులు, వ్యవసాయం సాగు చేసే రైతులు సహకరించాలని తెలిపారు. ఈ సమయంలో రామన్నపేట కామంచికల్లు ముత్యాలగూడెం పడమటితండా ఏరియాలో విద్యుత్ సరఫరా నిలుపుదల ఉంటుందని వివరించారు.

## ఆర్టీసి వైద్యాధికారి గిరీష్కు ఎస్డబ్ల్యూఎఫ్ సత్కారం

కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ ఖమ్మం రీజినల్ వైద్యా దికారి డాక్టర్ ఎ.వి.గిరిసింహారావును ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) డిపో కమిటి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. సోమవారం మధ్యాహ్నం ఖమ్మం నూతన బస్సు ప్రయాణ ప్రాంగణంలోని వైద్యశాలలో వైద్యాదికారి ఎ.వి.గిరిసిం హారావును కలిసి ఎస్డబ్ల్యూఎఫ్ నాయకులకు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలు వాతో సత్కరించి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్టీసి ఖమ్మం రీజియన్లో ఉద్యోగుల, ఉద్యోగుల కుటుంబాలకు వైద్యా దికారిగా ఆయన అందిస్తున్న సేవలను ఉద్యోగుల ఆరోగ్యాల రక్షణ కోసం క్రమం తప్పకుండా ఆయన నిర్వహిస్తున్న ఆరోగ్య అవగాహన శిభి రాలను గుర్తు చేస్తూ ఆయన సేవాతత్పరతను ప్రశంసించారు. ఆర్టీసి ఎస్డ బ్ల్యూఎఫ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి, ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులు బుగ్గ వీటి లింగమూర్తి, సహాయ కార్యదర్శి బుడిగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన

## - జిల్లా వ్యాప్తంగా ఐదు ప్రత్యేక బృందాల ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**



*కొత్తగూడెం క్రైం, జూలై 1 - ప్రభాతవార్త:* బాలకార్మిక వ్యవస్థని నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా ఈ నెల 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించబడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో బాలకార్మికుల విముక్తి కోసం దాడులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొతనతం ఐదు ప్రత్యేక బృందాలను ఈ దాడులను నఇర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ దాడుల్లో భాగంగా బాల కారఇ్మకులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరుగుతుందని అన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యాజమానులకు కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆపరేషన్ ముస్కాన్ బృందాల ద్వారా పట్టుకున్న చినర్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరుగుతుందని వివరించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సి లింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనాధ పిల్లలను సంరక్షణ గృహాలకు తరలించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనపడితే డయల్100కి లేదా 1098కి కాల్ చేసీ సమాచారం అందించాలని అన్నారు.

# మూడున సత్తుపల్లికి రానున్న ముగ్గురు మంత్రులు





*సత్తుపల్లి, జూలై 1, ప్రభాతవార్త:* సత్తుపల్లిలో 3వ తేదీన ఏర్పాటు చేసిన వన మహోత్స వ కార్యక్రమానికి ముగ్గురు మంత్రులు రానున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న ఉదయం 9.30 గం టలకు సత్తుపల్లి జలగం వెంగళరావు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో జరగనున్న వనమహోత్స వ కార్యక్రమానికి రెవెన్యూ సమాచారశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, చేనేత జౌలిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవాదయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ వీరితో పాటు ప్రకృతి కవి, ప్రజా కవి జయరాజు కూడా హాజరవుతున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. పై కళాశాలలో 3వ తేదీన జరిగే వన మహోత్స వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు గాను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ సోమవారం అన్ని శాఖల అధికారుల తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించా రు.


ఈ సమీక్షలో కల్లూరు కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సిఐ టి. కిరణ్, ఎఫ్‌డివో మంజుల, రేంజ్ అధికారిణి స్నేహలత, మున్సి పల్ కమిషనర్ రవి బాబు, సింగరేణి జేవీఆర్, కిష్టారం పీవోలు ఎన్‌విఆర్ ప్రహల్లాద్, ఎంవి నర్సి ంహారావు, సివిల్ ఎస్ఇ రవి కుమార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు. అనంతరం జేవీఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే వన మహోత్స వ కాకార్యక్రమం ప్రదేశాన్ని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌తో పాటు పై అధికారులు పరిశీలించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, మున్సి పల్ వైస్ ఛైర్ పర్సన్ తోట సుజ లారాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సి ంహారావు, దొడ్డా శ్రీనివాసరావు, గాదె చెన్నారావులతో పాటు అ ధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ వ్యతిరేకించండి

### జేవీఆర్, కిష్టారం ఓసీల్లో నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన



*సత్తుపల్లి,జూలై 1, ప్రభాతవార్త:* బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని జేవీఆర్ , కిష్టారం ఓసీలలో టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. తెలంంగాణలో బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి మాత్రమే కేటాయించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దీనిపై స్పందించాలని, టిబిజికెస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేసి పై ఓసీల మేనేజర్‌లు నర్సి ంహారావు, బుడగం రామకృష్ణలకు మెమోరాండాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పోశాని వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కమిటీ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, రవి కుమార్; జీఎస్. శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ ఇంచార్జీలు పూర్ణ చందర్, వెంకట్రావు, ఎ న్‌వి. రావు, గణేష్, సీతారాం, నరేందర్, రాజ్ కుమార్, సూరిబాబు, నాగరాజు తదితర కార్మికులు పాల్గొన్నారు.



## కాల్వలో తీసిన చెత్తన వదిలేసిన ఎన్‌ఎస్‌పి అధికారులు

### చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు



*బోనకల్, జులై 01, ప్రభాతవార్త* మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎన్‌ఎస్‌పి కాల్వలో చెత్త పేరుకు పోయి ఉండగా ప్రజల సమాచారం మేరకు 15 రోజుల క్రితం



ఎన్‌ఎస్‌పి అధికారులు కాల్వలోని చెత్తను తీశారు. తీసిన చెత్తను వెంటనే ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాలి. కాని తీసిన చెత్తను ఎత్తకుండా 15 రోజుల నుంచి అక్కడే వదిలేశారు. పంచాయతీ అధికారులు కూడా పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో స్థానికులు ఈ రెండు శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే సీజనల్ వ్యాధుల ప్రబలే సమయం, గత మూడురోజుల నుంచి వర్షాలు పడుతుడంతో తీసిన చెత్త దుర్వాసనతో ఆ ప్రాంత ప్రజలు ఉండలేని పరిస్థితి నెలకొంది. స్థానికులు ఎన్‌ఎస్‌పి అధికారులను అడగ్గా తమకు ట్రాక్టర్ లేదని, అందుకే పంచాయతీ అధికారులకు రాత పూర్వకంగా తెలియజేశామని తెలిపారు. ఈ రెండు శాఖల అధికారులు నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారు. ఎన్‌ఎస్‌పి అధికారులు కాల్వలో చెత్త తీసేపుడు పంచాయతీ సిబ్బందికి ట్రాక్టర్ పంపవలసిందిగా కోరగా పంచాయతీ అధికారి వెంటనే పంపిస్తామని తెలిపారని చెబుతున్నారు. పంచాయతీ వారు ట్రాక్టర్ పంపకపోవడంతో ఇలా చెత్త ఉండిపోయిందని తాము చేసేదేమి లేదని ఎన్‌ఎస్‌పి అధికారులు అంటున్నారు. స్థానికులు ఈ రెండు శాఖల అధికారులపై మండి పడుతున్నారు. చెత్త దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశంలో ఇలా చెత్త తీసి వదిలేయడం ఎన్‌ఎస్‌పి అధికారులకు తగదని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. అసలే వర్షాకాలం కాల్వలో చెత్తకూడా శుభ్రంగా తీశారా అంటే అదీ లేదు, సగం వదిలేశారు. పై అధికారులకు చెప్పుకోవడానికి మాత్రం సగం పని చేసి వదిలేశారు. పంచాయతీ ప్రత్యేక పాలనలో అధికారులు కూడా పట్టించుకోవడం లేదని, దీనిపై అధికారులు స్పందించి చెత్తను తొలగించి ప్రజలు ఆరోగ్యం కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## ఎమ్మెల్యే దంపతులను సన్మానించిన లైవ్ సంస్థ



*సత్తుపల్లి,జూలై 1, ప్రభాతవార్త:* డాక్టర్స్ డే సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయాంనద్ విజయ్ కుమార్‌లను లైవ్ స్వచ్ఛంధ సేవా సంస్థ మంగళవారం శాలువాలతో సత్కరించింది. అనంతరం లైవ్ సంస్థ నిర్వాహకులు రామకృష్ణ, నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఓ వైపు ప్రజా సేవ చేస్తూ ప్రజా నాయకులుగా, మరో వైపు రోగులకు సేవనందిస్తూ వైద్యులుగా ఆ దంపతులు సమాజానికి రెండు కళ్లుగా కొనసాగుతున్న వీరిని డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సత్కరించడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయికి పెన్సిల్ ఆర్ట్‌తో గీసిన చిత్ర పటాన్ని ఆమెకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైవ్ సంస్థ నిర్వాహకులు గంగ్ర కిషోర్, కుమార్ రెడ్డి, మధుసుధన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతు వేధికల్లో రైతు మహాజన సభలు



*సత్తుపల్లి,జూలై 1, ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న రైతు బరోసా పథకం అమలు తీరుపై ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఎసిఎస్) ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలంలో సత్తుపల్లి, గంగారం, తుంబూరు రైతు వేధికల్లో మంగళవారం ప్రత్యేక మహాజన సభలు నిర్వహించ తలపెట్టినట్లు సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, మందపాటి వెంకటరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తిలు సోమవారం పత్రికలకు తెలిపారు. పై రైతు వేధికల్లో మండలంలో మంగళవారం 3 వేధికల్లో మూడు ప్రాంతాల్లో నిర్వహించే మహాజన రైతు సభలకు ఆయా రైతు వేధికల పరిధిలో ఉన్నటువంటి రైతులు హాజరై ప్రభుత్వం రైతులకు అందజేయనున్న రైతు భరోషా పథకం తీరు తెన్నుల పై సలహాలు, సూచనలు కోసం ఈ మహా సభలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ మహా సభలకు ఖమ్మం జిల్లా సహకారశాఖ అధికారి ఆధ్వర్యంలో ఉదయం 9. గంటలకు కొత్తూరు రైతు వేధిక వద్ద, 12. గంటలకు గంగారం రైతు వేధిక వద్ద, సాయంత్రం 3. గంటలకు తంబూరు రైతు వేధిక వద్ద ఈ మహాజన ప్రత్యేక సభలు నిర్వహించనున్నామని ఈ సభకు రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య, వెంకటరెడ్డి, కృష్ణమూర్తిలు కోరారు.




# వైద్యుడైన ఎమ్మెల్యే డా.తెల్లంకు శుభాకాంక్షల వెల్లువ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావుకు సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ముందుగా డా.వెంకట్రావు హస్పిటల్ అయిన నిఖిత ఆసుపత్రిలో సిబ్బంది శాలువాతో సత్కరించి కేక్‌ను కట్ చేశారు. భద్రాచలం డివిజన్ ఫారెస్టు అధికారులు పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రముఖులు లయన్ గాదె మాధవరెడ్డి, ఎస్కె అజీమ్, ఎడమకంటి రోశిరెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ చేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి,




బొంబోతుల రాజీవ్, రత్నం రజినికాంత్, అరికెల తిరుపతిరావు, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చుక్కసుధాకర్, తాళ్ల రవికుమార్, చేగొండి శ్రీనివాస్, చింతాడి రామకృష్ణ, కొప్పుల శ్రీను, ఒగ్గే రమణ, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, మాచినేని భాను, గాడి రాజేష్, హేమంత్, జాస్తి గంగాభారతి, మాజీ ఎంపీటీసీ జ్యోతి, శారద, అనురాధ, రసూల్ బీలు ఉన్నారు. అదేవిధంగా ప్రైవేటు ఎలక్ట్రిషన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చుక్క సుధాకర్ శాలువాతో సన్మానించి కేక్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్కే షాపింగ్‌మాల్ అధినేత, మండల కాంగ్రెస్ కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకురాలు పిట్టల లక్ష్మీకాంతం, వెంకటరమణ పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా బండారు చంద్రావు ట్రస్ట్, లయన్స్ క్లబ్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, వైద్యుడిగా డా.తెల్లం వెంకట్రావు చేసిన సేవలను కొనియాడారు.

## భద్రాద్రి వైద్యుల మార్నింగ్ వాక్


భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలోని వైద్యులందరూ మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడైన శాసనసభ్యుడు డా.తెల్లం వెంకటర్రావు హాజరై మాట్లాడుతూ .. ఏజెన్సీలో ఎంతోమంది ప్రజలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ, ప్రజల ఆరోగ్య రక్షణకు, ప్రజల ప్రాణాలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్న వైద్యులందరికి జాతీయ వైద్యుల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డా.ఆది మోహన్‌రావు, పెన్నింటి రాజశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ, డా.రమేష్‌చంద్ర, డా.పవన్‌కుమార్ డా.విజయ్, డా.నర్సింహారెడ్డి, డా.పుల్లయ్య, డా.నారాయణ, డా.విజయరావు, డా.ప్రవీణ్‌కుమార్, డా.వై.రాకేష్‌రెడ్డి, డా.స్పందన, డా.శ్రీనిధి, డా.పవన్, డా.కాపా విజయ్, డా.లోకేష్, డా.రవికుమార్, డా.కృష్ణప్రసాద్, తదితర వైద్యులు పాల్గొన్నారు.

## గోవులను సంరక్షించాలని పంచాయతీ ఈవోకు వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



రోడ్డు మీద తిరుగుతున్న గోవులను వారి యజమానులకు కానీ లేదా గోశాలలకు గాని తరలించి రక్షించాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వరరావుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన వెంకటేశ్వరరావు తక్షణమే చర్యలు తీసుకుంటానని, యజమానులను పిలిపించి చర్చిస్తానని, స్పందించని యెడల గోశాలలకు తరలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.నాయుడు, నాగ ప్రకాష్ వాల్మీకి, నాగేశ్వరరావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ ఎంపీటీసీకు పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం నడికుడి ఎంపీటీసీ సోడి తిరుపతిరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు సోమవారం నందులచెలక గ్రామంలో ఎంపీటీసీ సోడి తిరుపతిరావును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తునికి కామేశ్వరరావు, దామెర్ల శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీఎన్ఎన్,బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలను రద్దు చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలను రద్దు చేయాలని భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్డు ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టేకి చైతన్య మాట్లాడుతూ .. ప్రజల పౌర హక్కులను కాలరాసే చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం చాలా అన్యాయమని ధ్వజమెత్తారు. రాజ్యాంగ హక్కులను, స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మూడు చట్టాలపై పార్లమెంట్‌లో చర్చించి పునసమీక్ష చేయాలని, ప్రజల స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐలు, ఐఏఎల్, బీఆర్ఎస్, కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు, న్యాయవాదులు ఎం.వీ.ప్రసాద్, విద్యాసాగర్, దాగం ఆదినారాయణ, రేపూరి జయరాజు, పడిసిరి శ్రీనివాస్, కొండపల్లి మహేశ్వరరావు, పేరాల నాగరాజు, బండారు రమేష్, బండారు అరుణ్‌చందు, పేరాట వెంకటేశ్వర్లు, ఉప్పు గౌతమ్, తాత లలిత, విద్యదరి, సాధనపల్లి సతీష్, భాస్కర్, కాపుల ప్రకాష్ మల్లేష్, బీ.వీ.కార్తీక్, శివ క్రిష్ణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## అర్హులకు పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

### -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలోని సమావేశ మందిరంలో గిరిధర్బార్ నిర్వహించారు. అనేక మంది గిరిజనులు తమ అర్జీలను తీసుకుని వచ్చారు. వారి వద్ద నుంచి ప్రాజెక్టు అధికారి బీ.గౌతమ్ గిరిజనుల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పీవో బీ.గౌతమ్ మాట్లాడుతూ ... తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధించి అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అందించడానికి అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరాజు, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, ఎస్‌వో సురేష్‌బాబు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఉద్యానవనాధికారి అశోక్, ఎడీ అగ్రికల్చర్ భాస్కర్, మేనేజర్ ఆదినారాయణ, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, జేడీఎం హరికృష్ణ, ఇతర విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులకు పీవో ప్రశంస

భద్రాచలం, ప్రభాతవార్త :



ఐఐటీలో సీటు రాగానే అంతటితో చదువు ఆపకుండా మంచివారితో స్నేహం చేసుకుని అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి జీవితంలో స్థిరపడినప్పుడే చదివిన చదువుకు సార్థకత లభిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో టేకులపల్లి మండలం చాపలతండా గ్రామానికి చెందిన తేజావత్ సింధు, గురుకులం కళాశాల భద్రాచలంలో ఎంపీసీ వరకు చదివి ఐటీలో 236 ర్యాంకు సాధించి తిరుపతిలో బీటెక్ చేయడానికి సీటు సంపాదించిందని, ఏటూరునాగారం మండలం గోగుపల్లికు చెందిన ఈసం రితి స్రవంతి ఇంటర్ ఎంపీసీలో 69వ ర్యాంకు సాధించి ఐఐటీ గోరఖ్పూర్‌లో మైనింగ్‌లో చదవడానికి సీటు సంపాదిచిందని, టేకుపల్లి మండలం పెట్రా చింత గ్రామానికి చెందిన భూక్య పూజ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 467 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ స్థానం సంపాదించిందని ఆయన అన్నారు. బీటెక్, ఇంజనీరింగ్, మైనింగ్‌లో అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని, మంచి ర్యాంకు సాధించిన వారికి ఆర్సీవో గురుకులం వెంకటేశ్వరరావు, తల్లిదండ్రుల సమక్షంలో వారిని అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఐఐటీలో సీటు రావడానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులకు, విద్యార్థులకు భవిష్యత్తులో పై స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం కళాశాల ప్రిన్సిపల్ దేవదాస్, తల్లిదండ్రులు లక్ష్మీ, సంతోష్, జమున, రాంబాబు, విజయ, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

జాతీయ వైద్యుల, చార్టర్ అకౌంటెంట్ దినోత్సవం సందర్భంగా రోటరి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్థానిక రాఘవ నిలయం నందు రోటరీ క్లబ్ భద్రాచలం నూతన అధ్యక్షుడు దార బాలాజీరావు అధ్యక్షతన ప్రోగ్రాం చైర్మన్ డా.ముదిగొండ రామకృష్ణ సమక్షంలో డా.సోమయ్య, డా.అజిత్‌రెడ్డి, డా.శివ రామకృష్ణ, డా.నరసింహారెడ్డి, డా.విజయరావు, చార్టర్ అకౌంటెంట్‌లు పచ్చినీలం బాలకృష్ణ, మహేంద్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి విద్యాసాగర్, కోశాధికారి శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ పలివెల రవికుమార్, మాజీ ప్రెసిడెంట్‌లు పీ.మహాలక్ష్మి, యశోద రాంబాబు, బ్రహ్మారెడ్డి, మిని కేశవరావు, సుధాకర్‌రెడ్డి, జక్కం వేణు, నాగేశ్వరరావు, మధు, వసంతరావు, రఫీ, సభ్యులు, రాజశేఖర్, అజీమ్, చలపతి, శంకర్‌రెడ్డి, పాషా, ప్రసన్నకుమార్, అర్షాద్, సీతారామరెడ్డి, శేషుకుమార్, భద్రం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ డయేరియా కార్యక్రమం





*బోనకల్, జులై 01, ప్రభాతవార్త*

జిల్లా అధికారుల ఆదేశానుసారం జులై 1 నుంచి ఆగస్ట్ 31 వరకు అన్ని గ్రామాల్లో, మండల కేంద్రంలో 'స్టాప్ డయేరియా కార్యక్రమం' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్‌లో ఓఆర్ఎస్ జింక్ కార్నర్‌ను ఏర్పాటు చేశారు. వైస్ ఎంపిపి రమేష్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం కార్యక్రమం అంశం 'అతిసారం నివారణ, పరిశుభ్రత మూలాన్ని జాగ్రత్తగా చూసుకోండి'. సీజనల్‌గా వచ్చే అతిసారం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ స్రవంతి అవగాహన కల్పించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, నిల్వఉన్న ఆహారం తీసుకోకుండా ఎప్పటికపుడు సిద్ధపరిచిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. బయట కొనుగోలు చేసిన కూరగాయలు, మాంసం శుభ్రంగా మంచినీటితో కడిగిన తర్వాతనే వాడుకోవాలి. మాంసం పూర్తిగా ఉడకనివ్వాలి. బయట తయారు చేసిన ఆహారం తీసుకోకూడదని డాక్టర్ స్రవంతి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శ్రీనివాసరావు, రాధాలత, రమాదేవి, ఆజార్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ఆశ్రమ పాఠశాలలు

*-విద్యార్థుల చదువులు గట్టెక్కేదెలా -కల్తీకారం, పాడైపోయిన చింతపండు సరఫరా చేస్తున్న గిరిజనశాఖ అధికారులు*

*-బాలికల హాస్టల్‌కు పూర్తిస్థాయి ప్రహారీగోడ లేక బిక్కు బిక్కు- కనీసం స్వచ్ఛమైన మంచినీటి సదుపాయం లేక సతమతం*

*కొణిజర్ల,జులై01,ప్రభాతవార్త:*

ఆశ్రమ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు సతమతమవుతున్న దుస్థితి. ఓ ప్రక్క పర్మినెంట్ ఉపాధ్యాయులు లేక చదువులు ఎట్లా గట్టెక్కుతాయని ఆందోళన చెందుతుండగా మరోపక్క విద్యార్థులు కడుపు నింపుకోవడానికి తినే ఆహారాన్ని కూడా కల్తీకారం, పాడైపోయిన చింతపండుతో తయారు చేసూనత నాణ్యత లేకపోవడానికి తోడు..చివరికి త్రాగడానికి పరిశుభ్రమైన మంచినీళ్ల సౌకర్యం కూడా లేదా దాహం తీర్చుకుంటూ ఉన్నా హాస్టల్‌కు పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణం కూడా నిర్మాణం లేక ఏ సమయంలో ఏ విధమైన ఆకతాయిలు వస్తారేమోనని భయంతో బిక్కుబిక్కుమంటూ సమస్యలను ఓర్చి చదువు కోసం రోజులు వెలదీస్తూ గడుపుతున్న పరిస్థితి. కొణిజర్ల మండల కేంద్రాన్ని ఆనుకొని ఉన్న బస్వాపురం వద్ద ఉన్న బాలికలు, బాలురుల, ఆశ్రమ పాఠశాలల్లో కనబడుతున్న దుస్థితిపై తెలంగాణ గిరిజన సంఘం జిల్లా బృందం సందర్శించి సమస్యలపై సోమవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనేక సమస్యలు ఉన్నాయని వాటిని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.





**విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు**

ప్రస్తుతం బాలికలు ఉన్న ఆశ్రమ పాఠశాలలో దాదాపు 183 మంది ఉన్నారు. బాలురు ఉన్న ఆశ్రమ పాఠశాలలో 172 మంది విద్యార్థులు ఉన్నారు. జిల్లావ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలకు పర్మినెంట్ టీచర్ పోస్టులు లేక విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వెంటనే గిరిజన సంక్షేమశాఖ, ఆశ్రమ పాఠశాలలకు పర్మినెంట్ టీచర్ పోస్టులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంగ్లీష్ విద్య అందించడానికి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని అభిప్రాయపడ్డారు. బాలికలు ఉన్న ఆశ్రమ పాఠశాల వెనుక భాగాన ప్రహారీగోడ నిర్మించకపోవడం వలన రక్షణ లేకఉండా ఉందని వెంటనే ఐటిడిఏ అధికారులు ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. అదనపు తరగతి గదులతో పాటు వంటశాల, మరుగుదొడ్లు నిర్మించాలని విద్యార్థుల కోరినట్లు ఆయన తెలిపారు. గణితం, జీవశాస్త్రం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వెంటనే వాటిని భర్తీ చేయాలని అధికారులను కోరారు. ఆటస్థలం బాగు చేసి విద్యార్థులకు ఆరో ఆర్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాలికలు, బాలురకు డ్రైవింగ్ హాల్ లేక తరగతి గదిలోనే భోజనాలు చేస్తున్నారని, వెంటనే డైనింగ్ హాల్ లేక తరగతి గదిలోనే భోజనాలు చేస్తున్నారని, వెంటనే డైనింగ్ హాల్ నిర్మించి, వార్డెన్‌కు ఉండటానికి వసతిగృహాలో భవనాలు నిర్మించి పూర్తిస్థాయిగా వార్డెన్లు ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జిసిసి నుంచి విద్యార్థులకు సరఫరా చేస్తున్న సరుకులు నాసిరకంగా ఉన్నాయని, గిరిజన సంఘం బృందం పరిశీలనలో వెల్లడైనట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. కల్తీకారం, పాడైపోయిన చింతపండు జిసిసి నుంచి అందిస్తున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని నాణ్యమైన సరుకులను ప్రభుత్వం సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యాభివృద్ధికి నిరంతరం గిరిజన సంక్షేమశాఖ కృషి చేయాలని, మెనూ పెంచి విద్యార్థులకు పౌష్టిక నాణ్యమైన ఆహారం అందించాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేపడతామని భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కూడా సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. సర్వేలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు తేజావత్ సీతారాములు నాయక్, గిరిజన సంఘం కొణిజర్ల మండల కార్యదర్శి బానోతు హరిచంద్, దారావత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

*చర్ల, ప్రభాతవార్త :*

చర్లలోని అంబేద్కర్ నగర్ నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) గ్రామ, ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘ నాయకుడు మచ్చ వీర్రాజు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజాపెరియర్ మాట్లాడుతూ .. జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని మహాజన నేత మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని అన్నారు.




**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

## సీపీఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



*మధిరరూరల్, జూలై 1, ప్రభాతవార్త:*

ఈనెల 13,14,15తేదీల్లో మధిరలోని శ్రీరస్తు కల్యాణమండపంలో జరుగనున్న సీపీఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో దేశ సమైక్యత, సమగ్రతలతోపాటు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం సీపీఎం పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. ప్రజా, రైతాంగ, కార్మికుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించేందుకు జిల్లావ్యాప్తంగా పోరాటాలు చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## తమ సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ సీఎంకు వినతి



*మధిరరూరల్, జూలై 1, ప్రభాతవార్త:*

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు రూ.రెండులక్షలు, ఆయాలకు రూ.లక్ష వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో చావా పద్మ, అన్నం వరలక్ష్మి, ఆయాలు, టీచర్లు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను జయప్రదం చేయండి

*చర్ల, ప్రభాతవార్త :*

జూలై 4న ఖమ్మంలో జరిగే దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ముసలి సతీష్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. భూమి సమస్యను తన ఎజెండాగా పైకి తెచ్చిన కొమురయ్య ప్రదర్శన సదస్సు ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగనుందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసిన వారిలో జిల్లా నాయకురాలు ఇర్పా సమ్మక్క, సబ్కా నగేష్, రవి, రాజు, రుక్మిని, సబ్కా నాగలక్ష్మి, శ్రీదేవి, రమణ, బాయమ్మ పాల్గొన్నారు.

# గనుల వేలానికి వ్యతిరేకంగా కోల్‌బెల్ట్ కలెక్టరేట్ ముట్టడి



ఇల్లెందు టౌన్,ప్రభాతవార్త: బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా కోల్‌బెల్ట్ కలెక్టరేట్ ముట్టడిని ఈ నెల 5వ తేదీన చేపట్టనున్నట్లు వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బొగ్గు బ్లాక్‌ల వేలానికి వ్యతిరేకంగా 5న జరగబోయే కోల్‌బెల్ట్ కలెక్టరేట్‌ల ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బొగ్గు బావుల ప్రయివేటీకరణ, ఓపెన్ టెండర్ల రద్దుకై ప్రభుత్వం ఓపెన్ టెండర్లలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు వెలికితీతలో అపార అనుభవం గల సింగరేణికే బొగ్గు బ్లాకులను కేటాయించాలని సిరుల తల్లి సింగరేణిని కాపాడుకునేందుకు కార్మిక సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసిన మోదీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు సింగరేణిని సైతం అప్పజెప్పేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానించడం రాష్ట్రంలో సింగరేణిని నిర్వీర్యం చేయడమే అన్ని ఆరోపించారు. బొగ్గు బ్లాకుల వేలాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపట్టనున్నట్లు అందుకు ప్రణాళికలను సైతం రూపొందిస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఫిట్ కార్యదర్శులునూనె శ్రీనివాసు, లచ్చిరామ్, సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు బందం నాగయ్య, ఉడుత ఐలయ్య, కౌన్సిలర్ కుమ్మరి రవిందర్, బొల్లి కొమరయ్య, వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పును అమలు చేయాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: కోయగూడెం ఉపరితలగని-2 ఫిట్-1 భూనిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు పునరావాసం హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని నాయకులు రేపాలకు శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015వ సంవత్సరంలో కోయగూడెం ఉపరతలగని ఫిట్-2 ఫిట్-1కై కిష్టారం గ్రామ ఆదివాసీ గిరిజనుల సాగుభూములను సేకరించారని నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం అందరికీ ఇవ్వలేదని అర్హులైన నిర్వాసితులు న్యాం కోసం రెవెనూఒయ అధికారులను, హైకోర్టును ఆశ్రయించగా 12/10/2018న నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని తీర్పు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు నాలుగు సంవత్సరాలుగా ఆందోళనలు చేస్తున్న క్రమంలో కలెక్టర్ సైతం విచారణ చేపట్టి పునరావాసం, నష్టపరిహారం చెల్లించాలని పేర్కొన్నప్పటికీ యాజమాన్యం స్పందించట్లేదని ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్టేల్ అధికారి పదిరోజుల్లో సమస్యను పదిరోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం నర్సిహంరావు, జోగ దశరథ్, గుమ్మడి ఎర్రయ్య, వేప సమ్మయ్య, చుక్కమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వైద్యులకు ఘనంగా సన్మానం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రపంచ వైద్యుల దినోత్సవంను పురస్కరించుకుని ఏరియాలోని సింగరేణి వైద్యశాలలో ఐఎన్‌టీయూసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ గోచికొండ సత్యనారాయణ వైద్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు సోమవారం ఏరియా వైద్యశాలలో ఏరియా సూపరెండెంట్ డాక్టర్ మల్లారెడ్డి, వైద్యులు శారదాదేవి, లాస్య ప్రియలను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే వైద్యుడు ఎంతో ముఖ్యమని అన్నారు. నిత్యం ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని పూజించే ప్రతి ఒక్కరూ అనారోగ్యానికి గురైతే భగవంతుడితో సమానంగా వైద్యుడుని పూజిస్తామని అటువంటి వైద్యులను ప్రతి ఒక్కరు సమాజంలో గౌరవించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్యులకు వైద్యుల దినోత్సవంను పురస్కరించుకుని శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి



కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త: ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు లిఖిత పూర్వకంగా అందించిన సమస్యలు, విజ్ఞప్తులను సంబందిత అధికారులకు ఎండార్స్ చేశారు.

ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తుల్లో కొన్నిః

– లక్ష్మిదేవిపల్లి మండలం, సాటివాగూడెం పంచాయతీకి చెందిన వజ్జారాణి గృహాజ్యోతిపథకానికి ప్రజాపాలనలో దరఖాస్తును సమర్పించానని, తన కుటుంబానికి పథకాన్ని వర్తింపజేయాలని ఇచ్చిన దరఖాస్తును విద్యుత్‌శాఖకు పంపించారు.

– జూలూరుపాడు మండలం, బేతాళపాడు గ్రామానికి చెందిన గుగులోత్ సరస్వతి తను ప్రస్తుతం చదువుతున్న బేతాళపాడు ఎస్టీ బాలికల పాఠశాల నుంచి కొత్తగూడెం రామవరం నాగయ్యగడ్డలోని ఎస్టీ బాలికల పాఠశాలలో ప్రవేశానికి చేసుకున్న వినతిని ఆర్‌సీవో (ట్రైబల్ వెల్ఫేర్)కు పంపించారు.

– మణుగూరు మండలం తిర్లాపురం ఆగ్రహారం గ్రామ రైతులు మణుగూరు ఓసీ నుంచి పడిన దుమ్మ్ముధూళి, రసాయనాలతో తమ పంటలకు నష్టం కలిగిందని గత జనవరిలో దరఖాస్తు చేసుకున్నామని దీనిపై వ్యవసాయ అధికారి, కాలుష్య నివారణ అధికారి విచారణను నిర్వహించి నివేదికను ఇచ్చారని, ఇప్పటి వరకు పరిహారం అందలేదని ఇచ్చిన దరఖాస్తును సంబందిత అధికారికి పంపించారు.

– చంద్రుగొండ మండలం, గానుగపాడుకు చెందిన గుమ్మ గోపినాథ్ గొర్రెల పథకంలో తన వాటధనం రూ.43,750 కలెక్టర్ ఖాతాకు 2022లో జమచేశానని ఇంతవరకు తనకు గొర్రెలు పంపిణి కాలేదని, తన ఆర్థిక అవసరాల రీత్యా తాను చెల్లించిన డబ్బులను తిరిగి తన ఖాతాలో జమచేయాలని కొరుతు ఇచ్చిన దరఖాస్తును పశుసంవర్ధకశాఖ అధికారికి పంపించారు.

– ఇల్లెందు మండలం, ఇల్లెందులపాడు ఎస్సీ కాలనీకి చెందిన తమటం కళ్యాణి తాను ఒంటరి మహిళనని ఉపాధి పొందడానికి మహిళా శక్తి పథకంలో మీ సేవా కేంద్రాన్ని మంజూరుచేయాలని ఇచ్చిన దరఖాస్తును ఈడీఎంకు పంపించారు.

– మణుగూరు మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన ఎస్‌కె.నఫీజ్ పాషా సింగరేణి ఓసీలో తమ ఇంటిని కొల్పోయామని పీఎఫ్ కింద లక్షా నలభైవేల రూపాయాలు ఇచ్చారని, ఆర్ఆర్ ప్యాకెజీ ఇవ్వలేదని తమకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని ఇచ్చిన దరఖాస్తును ల్యాండ్ ఎక్విజేషన్ అధికారికి పంపించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లెందు ఏరియాలో 119శాతం బొగ్గు ఉత్పత్తి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియాలో గడిచిన జూన్ మాసంలో 119శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జీఎం జాన్.ఆనందర్ తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఉత్పత్తి, ఉత్పాదకతల వివరాలను వెల్లడించారు. నిర్దేశించిన 2.77లక్షల టన్నులకు 3.30 లక్షల టన్నులను ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. 0.15 లక్షల టన్నుల బొగ్గును రైల్వే 0.54లక్షల టన్నులను రోడ్డు మార్గం ద్వారా ఆర్‌సి.హెచ్.పీ ద్వారా 2.40లక్షల టన్నులతో మొత్తం 3.04లక్షల బొగ్గును బట్వాడా చేసినట్లు తెలిపారు. జూన్ మాసంలో 3 రేకుల ద్వారా బొగ్గును రవాణా చేశామన్నారు. ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 9.21 లక్షల టన్నులకు గాను 10.06లక్షల టన్నులతో 109శాతం ఉత్పత్తిని సాధించినట్లు పేర్కొన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేసిన అధికారులకు, కార్మికులకు ఈ సందర్భంగా జీఎం అభినందనలు తెలియజేశారు.

# విప్లవోద్యమానికి అంకితమైన నాయకుడు విశ్వనాథం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు ఎల్.విశ్వనాథం విప్లవోధ్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడని విప్లవోద్యమానికి అంకితమైన లంజపల్లి విశ్వనాథం మృతిచెందడం పార్టీకి, ప్రజలకు తీరని లోటని ఎన్డీ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు చంద్ర అరుణ పేర్కొన్నారు. నిరుపేద దళిత సామాజిక నేపథ్యంతో పార్టీలోకి వచ్చి చివరి శ్వాసవరకు పార్టీ రాజకీ యాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేశాడని విప్లవ కార్యకర్తగా నాయకుడిగా, రొంపేడు ఉపసర్పంచ్‌గా నీతిగా నిస్వార్థంగా పనిచేశాడని గుర్తు చేశారు. అనారోగ్యంగా ఉన్నా పార్టీ శ్రేయస్సుకై పనిచేశాడని చివరి శ్వాసవరకు పార్టీ అభ్యున్నతికై పనిచేసిన వ్యక్తిగా అందరి గుండెల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు. విశ్వనాథం మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు.మృతికి సంతాపం తెలియజేస్తూ కటుంబానికి ప్రగాఢ సాను భూతిని వ్యక్తపరిచారు. షేక్ యాకూబ్‌షావళి, పాయం వెంకన్న సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# గుండాలలో ఘనంగా డాక్టర్స్ డే



గుండాల, ప్రభాతవార్త: గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం జాతీయ వైద్యుల దీనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి మినిష్‌రెడ్డిని శాలువాతో వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లస్టర్ హెల్త్ అధికారి శ్రీహరి మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మను కల్పిస్తాడని తెలిపారు. వైద్యశాలలో వైద్యుడు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. వైద్యశాలలో వైద్యుడిగా ఒక్కడే ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆయన అందిస్తున్న వైద్యసేవలను ప్రజలు మర్చిపోలేరని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్స్ డే సందర్భంగా కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి పద్మ, ఎంటీఎస్ సత్యం, ఎల్లి రమేశ్; ఏఎన్ఎంలు భువనేశ్వరి, అరుణ, కమల, అనసూయ, ధనమ్మ, మీనా, హెల్త్ అసిస్టెంట్‌లు రాఘవులు, రమేశ్, బిక్ష్య, మౌనిక, సంగీత, డీఈవో సత్తిబాబు, కృష్ణవేణి, విజయ్, కోటయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గు బ్లాక్‌లు సింగరేణికే కేటాయించాలి



*కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ ఆధ్వర్యంలో సోమవారం కార్యకర్త సమావేశం నర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లు సింగరేని సంస్థకే కేటాయించాలని, ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర బొగ్గుగనుల శాఖామంత్రి కిషన్‌రెడ్డికి సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాక్‌లు కేటాయించాలని వినతి పత్రం ఇచ్చినట్లుగా తెలిపారు. గత బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల హయాంలోనే 13 మంది బీఆర్ఎస్ ఎంపీలు 2015లో ఎంఎండీఆర్ యాక్టు 17(ఏ)కు సానుకూలంగా ఉండి ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. ఎంఎండీఆర్ 17(ఏ) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించే అవకాశం ఉన్నా కూడా ఎందుకు కేటాయించడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆల్బర్ట్, ఎండీ రజాక్, వెంకటేశ్వర్లు, అభిషేక్, మహేష్, భీముడు, గౌస్, పోశం శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, సత్తార్‌పాషా, చిలక రాజయ్య, గోపు కుమార్, కుమారస్వామి, ప్రభాకర్, ఐమన్, మేంగని అశోక్, విప్లవ్, తిరుపతిరావు, రాజేశ్వరరావు, నటరాజ్, కొమరయ్య, బిక్షపతి, యాకుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగాజాబ్‌మేళాను నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలి: ఎమ్మెల్యే



*కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:*

మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా జాబ్‌మేళాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగ యువత ఇటువంటి జాబ్ మేళాలు ఉపయోగించుకొని తద్వారా అందినటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి ఇటువంటి ఆలోచనలను సాదరంగా మేము ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో కలిసి ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## రైతు పొలంలో జాలిని ఎత్తుకెళ్ళిన దుండగులు

*చింతకాని, జూలై 1,, ప్రభాతవార్త :*



చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన చెవుల తిరుపతిరావు అనే రైతు తన పొలానికి చుట్టు ఫెన్సింగ్ వేసుకొని సాటు చేసుకున్న ఇనుప జాలిని సోమవారం గుర్తు తెలియని దుండగులు దొంగలించారు. రూతు తెలిపిన వివరాల మేరకు ఊరు పక్కనే ఉన్న తన యొక్క 2ఎకరాల వ్యవసాయ భూమికి ఒక సంవత్సరం క్రితం సుమారు రూ. 3లక్షలు ఖర్చు పెట్టి చుట్టూ జాలి వేశారు. దానిని ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 50అడుగుల ఇనుప జాలిని కట్ చేసుకుని ఎత్తుకెళ్ళారని తెలిపారు. దీని యొక్క విలువ రూ. 30వేల సుమారు ఉంటుందని తమకు న్యాయం చేయాలని స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. చింతకాని ఎస్సై ఎస్‌కె నాగులుమీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## బదిలీలు, ప్రమోషన్‌ల జీవో విడుదల చేయాలి

*దమ్మపేట, జూలై 01 ప్రభాతవార్త:*



గురుకులాలో పనిచేసే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌ల జీవో తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం దమ్మపేటలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లు విజయవంతంగా ముగిసాయని అన్నారు. అదే క్రమంలో ఎన్నో సంవత్సరాలుగా బదిలీలు, ప్రమోషన్‌ల కోసం ఎదురుచూస్తున్న గురుకుల ఉద్యోగుల బదిలీలు, ట్రాన్స్‌ఫర్‌లకు సంబంధించిన జీవో వెలువడలేదని ఈ విషయంలో గురుకుల ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వ అర్థం చేసుకోవాలన్నారు. విద్యాసంవత్సరం మొదలైన గురుకుల టీచర్‌లు తమ పిల్లలను ఎక్కడ చదివించాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారని బదిలీలు అయితే ఉద్యోగులైన భార్యభర్తలు తమకు దగ్గర పని చేయాలని ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. కావున జీవో విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కోరారు.

## హెచ్‌ఎం జరీనాకు ఘన సత్కారం



*కొత్తగూడెం అర్బన్, జూలై 1 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న హెచ్‌ఎం జరీనా 25 సంవత్సరాలుగా ఉత్తమ సేవలను అందించి బదిలీపై భద్రాచలం వెళ్తున్న సమయంలో ప్రభుత్వ పాఠశాలలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు. జరీనా ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిస్తూ విద్యార్థులకు ఆటపాటలు, ఇతరత్రా వాటిలో పిల్లలను ఎంతో ప్రోత్సహిస్తూ భవిష్యత్తుకు బాటలు వేశారని కౌన్సిలర్ అన్నారు. ఈ సందర్భంగా ఎనగందుల లక్ష్మణచారీ, వెంకటలక్ష్మీ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వెంకట రామాచారీ, శంకరాచారీ, రాజేశ్వరమ్మ, మాచర్ల శ్రీనివాస్, టీచర్లు పాషా, స్కూల్ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలి

### - సమావేశంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ



*కొత్తగూడెం టౌన్, జూలై 1 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలో వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య పనులు నిర్వహించాలని, ప్రజలు అంటురోగాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. కమిషన్ శేషాంజన్ స్వామితో కలిసి మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సిబ్బందితో సమీక్షించారు. దోమల నివారణకు ఆయిల్ బాల్స్, మందులు ఫాగింగ్, స్ప్రే చేయాల్సిందిగా సూచించారు. రోడ్ల మీద గోవులు పడుకొని వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నందున రోడ్లమీద తిరిగే గోవులను తక్షణమే గోషాలకు తరలించాలని సూచించారు. పట్టణంలోని పందుల విచనచలవిడిగా జననివాస ప్రాంతాల్లో తిరిగి వ్యాధులు ప్రబలకుండా పందుల పెంపకం యాజమాన్యంకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం పట్టణంలో సెప్టిక్ ట్యాంక్ లేకుండా డ్రైనేజీలో వదిలే ఇంటి యజమానులకు 15 రోజుల్లో సెప్టిక్ ట్యాంక్ కట్టుకోవాల్సిందిగా లేనియెడల మున్సిపల్ యాక్టు ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్లు అశోక్, వీరభద్రాచారీ, శానిటేషన్ జవాన్లు నవీన్, లక్ష్మణ్, సలీం, ప్రభుదాస్, రాజేష్, శ్రీహరి పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## తెలంగాణలో జనసేన రావడం తధ్యం

*దమ్మపేట రూరల్ ,జూలై 01 ప్రభాతవార్త :*



వచ్చే స్థానిక సంస్థలలో జనసేన పార్టీ పోటీచేయడం తథ్యమని , దానిలో ఎటువంటి సందేమం లేదని పవన్‌కళ్యాణ్ అభిమాని, జనసేన పార్టీ నాయకులు ఇర్లా కుమారస్వామి నాయుడు అన్నారు. సోమవారం ఆయన ఈ మేరకు మాట్లాడుతూ గత రెండురోజుల క్రితం తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చి ముడుపులు చెల్లించిన సందర్భంలో తెలంగాణ జనసేన నేతలతో కొద్దిసేపు మాట్లాడినట్లు అభిమానులకు సమాచారం అందిందన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రాలో ఎలాగైతే బిజెపి తో పొత్తుకుదుర్చుకొని ఎన్నికల బరిలో విజయం సాధించారో అదే ఫార్ములాతో తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా పవన్ ఫార్ములా ఖాతా తెరవాలనే ఆలోచనలో ఉన్నట్లు అభిమానులు కొందరు చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ నుండి విజయం సాదిస్తామనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయ బదిలీ వీడ్కోలు



*దమ్మపేట రూరల్ ,జూలై 01 ప్రభాతవార్త :*

మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇప్పటి వరకు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి బదిలీ పై వెళుతున్న పలువురు ఉపాధ్యాయులను గ్రామస్థులు శాలువాతో సత్కరించారు. సోమవారం జరిగిన వీడ్కోలు సమావేశానికి మండల విద్యాశాఖాధికారి కీసరి లక్ష్మీ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. నోడల్ అధికారి జగపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల బదిలీపై వెళ్ళిన పి.సత్యనారాయణ రెడ్డి, బి.వినోద్ కుమార్, ఏ. ధనపూర్ణ, ఎస్.రవికుమార్‌లకు ఘనంగా వీడ్కోలు సత్కారం చేశారు. అదేవిదంగా నూతనంగా జాయిన్ ఐన షేక్ మస్తాన్ వలీ, విజయ శేఖర్ రెడ్డి, షేక్ సైదులు, సిహెచ్.అరుణ లకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్,ఎర్రా వసంతరావు, మడకం రాజేష్,కాసాని ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట రూరల్, జూలై 1 ప్రభాతవార్త:*

నేడు మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత శాఖ ఎడిఇ వెంకటేశ్వర్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వినాయకపురం 33/11కెవి సబ్‌స్టేషన్‌కు వచ్చు 33కెవి వినాయకపురం ఫీడర్ మెయింట్‌నెన్స్ కారణంగా ఉదయం 8గంటల నుండి మద్యాహ్నం 12గంటల వరకూ మంగళవారం వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని అన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 4న రైతుభరోసా పథకంపై సమావేశం

*అశ్వారావుపేట రూరల్, జూలై 1 ప్రభాతవార్త:*

రైతు భరోసా పథకం గురించి రైతుల నుండి సలహాలు సూచనల కొరకు ప్రత్యేక సమావేశం ఈనెల 4వ తేదీ గురువారం జరుగుతుందని సొసైటీ కార్యదర్శి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అశ్వారావుపేట రైతు వేదికలో మహాజన సభ సొసైటీ అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకూ జరుగు ఈ సమావేశానికి రైతులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# కుష్ఠు నివారణకు కుంటి సాకులు

**కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు బుట్టదాఖలు**

**పనిచేయాల్సిన సిబ్బంది అడ్రసెక్కడ**

**డిప్యుటేషన్లపై పబ్బంగడుపుతున్నారట**

**ఇప్పటికైనా వ్యవస్థని గాడిలో పెట్టాలి**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

కుష్ఠు వ్యాధి ఎంత భయంకరమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దీన్ని అరికట్టేందుకు నిరంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అందుకు అవసరమైన నిధులు సమకూర్చి పల్లెల్లో సిబ్బందిని పెట్టినా, అశ్వారావుపేట లాంటి ప్రాంతాల్లో ఉద్యోగులను కేటాయించినా వారెవరూ కంటికి కనిపించడంలేదు. వారసలెక్కడున్నారో కూడా ఎవ్వరికీ అంతుపట్టడంలేదు. గట్టిగా నిలబెట్టి అడిగితే డిప్యుటేషన్ల మీద మరో చోట ఉద్యోగం వెలగబెడుతున్నారంటూ సమాధానాలు వస్తున్నాయి. లెప్రసీ-ఎయిడ్స్ వ్యాధులను అరికట్టమని వీళ్ళకి బాధ్యతలిస్తే, ఇలా చేస్తే ఎలా మరి. జిల్లా వైద్యాధికారులు కూడా అన్నీ తెలిసినా నోరు మెదపడంలేదు. పైగా కొత్తగూడెం జిల్లా ప్రధాన స్థానంలో లేని పోస్టుల్లో వీళ్ళకి రాచమర్యాదలు చేస్తున్నారట. పాలనాధికారి పేరిట ఘనంగా కీరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. బహుశా వీళ్ళలో ఒక ఆలోచన ఉండి ఉండవచ్చు. ఎలాగూ లెప్రసీ-ఎయిడ్స్ కేసులు లేవు కదా అనే నిర్లక్ష్యమే కావచ్చు. కానీ పరిస్థితి అలా లేదని క్షేత్రస్థాయి అనుభవాలు చెబుతున్నాయి. అడపాదడపా కుష్ఠు ట్రేసవుతూనే ఉన్నదనే వార్తలు విన్నప్పుడు భయమేస్తున్నది. ఈ విభాగంలో పనిచేయాల్సిన సిబ్బందికి మాత్రం ఇవేమీ పట్టవు. ఒక్కసారి ఈ జబ్బు నేపథ్యాన్ని మననం చేసుకుందాం. 1700 సంవత్సరాల క్రితమే చైనా, అలానే కొన్ని ఆసియా దేశాల నుంచి వ్యాపారాలు లేదాయుద్ధాల ద్వారా ఇది భారతదేశానికి పాకినట్లు చరిత్ర చెబుతున్నది.



దీన్ని ఎలాగైనా నిర్మూలించేందుకు మన ప్రభుత్వాలు చేయని ప్రయత్నాలు లేవంటే అతిశయోక్తి కాదు. జాతీయ కుష్ఠు నివారణ పథకం (ఎన్ఎల్ఈపి) పథకం ద్వారా దేశవ్యాప్తంగా అడుగడుగునా "జీరో సిగ్మా" కోసం యుద్ధం ప్రకటించి 2005 నాటికల్లా ఘన విజయాన్నే సాధించడం మనందరికీ గర్వకారణం. 1980-2005 మధ్యకాలంలో మనకు కుష్ఠురోగులు ఎక్కువగా కనిపించేవారు. ఆ తర్వాత ఈ సమస్య ఎదురుకావడంలేదు. అందుకు ఇందాక చెప్పిన నేషనల్ లెప్రసీ ఎరాడికేషన్ ప్రోగ్రాం ద్వారా అందింపబడుతున్న "మల్టీడ్రగ్ థెరపి-ఎండిటి" పుణ్యమనే చెప్పాలి. ఐతే మళ్ళీ ఈ మధ్య కాలంలో తారసపడుతుండటం ఆందోళన కలిగించే అంశం.

### రాజ్యసభలో ప్రస్తావన

రాజ్యసభ సభ్యులు ముకుల్‌బాలకృష్ణవాస్మిక్ దేశంలో కుష్ఠు వ్యాప్తి గురించి 21.03.2023 తేదీన ప్రశ్న నెంబర్: 2342 ద్వారా వివరాలు కోరడం జరిగింది. దీనికి కేంద్ర ఆరోగ్య శాఖ జవాబిస్తూ తెలంగాణా రాష్ట్రంలో ఈనాటికి కూడా 07శాతం కేసులు నమోదవుతున్నట్లు వెల్లడించింది. ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, చండీగడ్, ఢిల్లీ ల తరువాతి స్థానం మన తెలంగాణాదేనని తేల్చి చెప్పారు. ఈ నమోదు ఆమోదయోగ్యం కాదనే విషయాన్ని ఆ శాఖ ధృవీకరిస్తూ "నేషనల్ స్ట్రాటజిక్ ప్లాన్(ఎన్ఎస్‌పి)" అనే ఒక పథకాన్ని



30.01.2023 నుంచీ దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చినట్లు చెప్పారు. దీని ద్వారా లెప్రసీ రోడ్ మ్యాప్‌ని అన్ని రాష్ట్రాలూ సిద్ధంచేసి, 2027నాటికి నూటికి నూరుశాతం ఈ మహమ్మారి దేశంలో లేకుండా ధరిమికొట్టాలని సంకల్పించినట్లు ఈ ప్రశ్నకు జవాబుగా కేంద్రం వెల్లడించింది. సస్టయినబుల్ డెవలెప్‌మెంట్ గోల్(ఎస్‌డిసి) కోసం ప్రతీ రా ష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వారీగా వార్షిక లక్ష్యాలు (ఈయర్లీ టార్గెట్స్) నిర్దేశించడం, ప్రజా ఆరోగ్యంమీద ప్రత్యేక దృష్టిపెట్టి వాడవాడలా సర్వేలు ఉధృతం చేయడం, వ్యాధిలక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి తదనుగుణమైన చికిత్స అందించడం, దానితోపాటే రోగులకు తగిన సాంకేతిక సలహాలను అందుబాటులో ఉంచడం, రోగం ఇతరులకు పాకకుండా కట్టుదిట్టం చేయడం, ఈ ప్రధాన అంశాలపై ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అప్రమత్తంగా ఉండేలా ఆదేశాలు జారీచేసినట్లు సాక్షాత్తూ పెద్దల సభలో ప్రభుత్వమే ప్రకటించింది. కానీ అశ్వారావుపేట లాంటిచోట జరుగుతున్నది ఏమిటి. ఆ విభాగంలో ఉద్యోగం చేయాల్సిన వారే డిప్యుటేషన్‌మీద గైర్హాజరైపోతే, జాతీయ కుష్ఠు నివారణ కోసం మన దేశ రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న యజ్ఞం వృథా అవడంలేదా. ఆరోగ్యశాఖ ఆలోచించాలి. తక్షణం వారికి వారి యధా స్థానాలకు తిరిగి పంపాల్సిన అవసరం ఉన్నది.



## మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన...

**- భారీగా తరలి వచ్చిన నిరుద్యోగ యువత**

**- సందడిగా మారిన కొత్తగూడెం క్లబ్**

**- 2450 మంది రిజిస్ట్రేషన్... 1531 మంది ఎంపిక**

**- పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:**

తెలంగాణ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ సికింద్రాబాద్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా యువజన, క్రీడల శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి నిరుద్యోగ యువత భారీగా తరలి రావడంతో కొత్తగూడెం క్లబ్ ప్రాంగణం అంతా సందడి మారింది. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, బీఈ, డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంసీఎస్, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులలో చదివి నిరుద్యోగులైన వారు ఈ జాబ్ మేళాలో మొత్తం 2450 మంది తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారంతా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. సుమారు 60 ప్రైవేట్ కంపెనీలలో మొదటి విడతలో 603 మంది ఉద్యోగ అవకాశాలు పొందగా, తర్వాత విడతలో 928 మందికి ఇంటర్వ్యూలు చేసి చేయగా మొత్తం 1531 మందిని ఈ జాబ్‌మేళాలో ఎంపిక చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ఈ జాబ్‌మేళాను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఉద్యోగం పొందిన వారు క్రమశిక్షణతో మంచిగా పనిచేసుకొని ముమ్ముందు మంచిమంచి స్థానాల్లో స్థిరపడాలని అన్నారు. అనంతరం ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు, జిల్లా ఉపాధి కల్పన అధికారి విజేత, జిల్లా యువజన క్రీడల అధికారి సంజీవరావు, సూపరింటెండెంట్ ఉదయ్‌కుమార్, సిబ్బంది తిరుమలరావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఓటమి ఎరుగని వీర వనిత



**- హ్యాట్రిక్ సాధించిన సీనియర్ ఎంపీటీసీ....**

**- రాజకీయాల్లోనే కాదూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా 'కొల్లు' మార్క్**

**- జిల్లా ఎంపీటీసీల సంఘానికే అధ్యక్షురాలు**

**- హ్యాట్రిక్ ఎంపీటీసీ టైగర్ కొల్లు పద్మ**

**లక్ష్మీదేవిపల్లి, జూలై 1 - ప్రభాతవార్త:**

**"ఆడవారంటే ఇంటింటికే పరిమితం కాదు... తాము అనుకుంటే ఏదైనా సాదించి చూపిస్తారు... మగవారితో సమానంగా పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో తమ సత్తా చాటుకుంటున్నారు... కేవలం విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తమకు సాటి ఎవరు లేరని నిరూపిస్తున్నారు... మన సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ..."**

ప్రతీ ఇంటిలో వారి ఇంటి ఆడబిడ్డగా.... అందరి మనసులు దోచుకొని తనదైన శైలిలో తన భర్త కొండలరావు, పిల్లలు సంపత్‌కుమార్, సంతోష్‌కుమార్‌ల సహకారంతో శ్రీనగర్ పంచాయతీలోనే కాదు లక్ష్మీదేవిపల్లి మండలంలో ఎవరికీ ఏ అవసరం వచ్చినా నేనున్నానమ్మా అంటూ భరోసా ఇచ్చి వారికి తోచిన విధంగా సహాయం చేస్తున్న ఆమె ఒక డైనమిక్ లీడర్... మగవారికి ధీటుగా నమ్ముకున్న వారి కోసం కష్టపడే తత్వం ఉన్న ఆమెను మూడు సార్లు ఒకే చోట నుంచి

ఓటమి ఎరుగని హ్యాట్రిక్ ఎంపీటీసీగా గెలిపిస్తున్న శ్రీనగర్ పంచాయతీ ప్రజలు ఎంపీటీసీని తన ఇంటి పేరుగా మార్చుకున్న ఆమెనే మన కొల్లు పద్మ... 1999లో రాజకీయంలోకి అడుగు వేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తరపున ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యాదర్శి అయ్యారు. 2005లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులుగా అయ్యారు. కార్యకర్తగా తను ప్రజల కోసం కష్టపడే తత్వం చూసి ఆమెను ప్రజాప్రతినిధిగా చేయాలని అప్పుడు ఉన్న గౌరవ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, గౌరవ ఎంపీ రేణుకా చౌదరిలు 2006లో ఎంపీటీసీగా నిలబెట్టారు. 2014లో రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీగా గెలిచారు. 2019లో టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీటీసీగా గెలిచారు. మూడుసార్లుఒకే చోట నుంచి ప్రజల అండదండలతో భారీ మెజార్టీతో విజయం సాధించారు. తెలంగాణ సాధించడానికి తనవంతుగా ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా ఎంపీటీసీ పదవికి కూడా రాజీనామా చేసిన ఘనత ఆమెది. ఎంపీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొల్లు పద్మను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంటే ఆమె ఎంత కష్టపడిందో అర్థం అవుతుంది. ఎలక్షన్‌లో గెలిచాక గెలిచాము కదా నాకేంటి అని కాకుండా ప్రతీ క్షణం ప్రజలకు ఏం అవసరంతెలుసుకుంటూ వారికి అనుగుణంగా వారి ఇండ్లలో మంచి జరిగినా, చెడు జరిగినా వారందరికీ ఆడబిడ్డలా ముందుండి నడిపిస్తారు. ముఖ్యంగా మహిళలకు ఏ కష్టం వచ్చినా ఒక అక్క లాగ పక్కన ఉంటారు. శ్రీనగర్ పుట్టి ఎన్నో సంవత్సరాలు అయినా

కానీ సరైన రోడ్లు లేవు తను ఎంపీటీసీ అయిన వెంటనే శ్రీనగర్ అయ్యప్పస్వామి ఆలయం నుంచి ఆశ్రమం వరకు సుమారు రూ.30 లక్షల వ్యయంతో రోడ్డు వేయించిన ఘనత ఆమెది. ఇందిరానగర్ అంకాలమ్మ ఆలయం వదనద రోడ్డులేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారు తన సొంత ఖర్చులతో రోడ్డుకి గ్రావెల్ తోలించిన సూపర్ లీడర్ ఆమె తర్వాత అదే రోడ్డుకి సుమారు 40 లక్షల నిధులతో సీసీ రోడ్డు వేయించారు. బతుకమ్మ ఆడుకోవడానికి సుమారు రూ.15 లోల నిధులతో బతుకమ్మ ఘాట్ వదనద నిర్మాణం చేశారు. సాయినగర్‌లో సీసీ రోడ్లు డైనేజీ కట్టించారు.

డ్రైనేజీలు, రోడ్లు కాకుండా నడిచే దారులలో ఉన్న విద్యుత్ స్తంభాలు తీయించి ప్రజల బాధలు తొలగించారు. ప్రజల ఇబ్బంది పడుతున్నారు అని వారు బాధ పడకూడదని అశోక్‌నగర్, ఇందిరానగర్ మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ తీయించి వారి బాధను తొలగించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు వచ్చినా ప్రజలకు అందేలా చేస్తారు. ఎంతో మందికి రేషన్ కార్డులు, పెన్షన్లు, హౌసింగ్ ఇప్పించారు. ఇప్పుడు వస్తే నేషనల్ హైవే బ్రిడ్జి గురించి కూడా ఎన్నో సార్లు గౌరవ డీఈవో శైలతో మాట్లాడి నాణ్యతతో కూడిన విధంగా తొందరగా పనులు పూర్తి చేయాలని, అలాగే బడి పక్క నుంచి సుమారు 6 వేల మంది ప్రజలు నడుస్తారు కాని వారికి ఇబ్బందులు కలగకుండా వాహనాలు వెళ్లే విధంగా అలాగే సాయినగర్ వైపు కూడా రెండు వైపులా రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఎవరిని ఏ ఆర్థిక సా యం అడగకుండా తనకు ఉన్న దాంట్లో సొంత ఖర్చులతో కరోనా లాక్‌డౌన్ టైంలో నిత్యావసరాల సరుకులు పంచడమే కాదు స్వయంగా తానే వంట చేసి ఒక అమ్మ లాగా



పంచాయ తీ పారిశుధ్య కారఇ్మకులకు మూడు నెలల పాటు భోజనం పెట్ట డం కాకుండా వలస కూలీలకు కూడా భోజనం పెట్టినందుకు ఇప్పుడు ఉన్న ఎస్పీ రోహిత్‌రాజు ప్రత్యేకంగా అభినందించారు.

**- కొల్లు పద్మకు వరించిన అవార్డులు...**

అప్పుడు ఎంపీగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా స్త్రీ శక్తి అవారు (కలెక్టర్ చేతుల మీదుగా), హరితమిత్ర అవార్డు, బెస్ట్ ఎంపీటీసీ అవార్డు, ఇంటర్నేషనల్ మహాత్మా గాంధీ అవార్డు, మథర్ థెరిస్సా అవార్డు, జ్యోతిరావుపూలే అవార్డు, సావిత్రిబాయి పూలే అవార్డు, సేవారత్న అవార్డు, మహిళా శిరోమణి అవార్డు ఇలా ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న ఆమె తన కటుంబాన్ని ఒక పక్కన తనను గెలిపించిన ప్రజలను ఒక పక్కన రెండింటినీ ఏ లోటు లేకుండా చూసుకుంటు కుటుంబంలో మంచి భార్యగా అమ్మగా అత్తగా పొలిటికల్‌లో మంచి కార్యకర్తగా ఎంపీటీసీగా ప్రజలతో, ఎమ్మెల్యేలతో, ఎంపీలతో, మంత్రులతో, నాయకులతోనే కాకుండా అధికారులతో కూడా మన్ననలు పొంది శబాష్ అనిపించుకుంటున్నారు సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ.

# ఘనంగా ప్రైడ్ ఇండియా అవార్డ్స్

**వైద్యులకు డా.బి.సి.రాయ్ నేషనల్ అవార్డు**

**ముఖ్య అతిథులుగా ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జి అర్చనకుమారి**

**ఖమ్మం కల్చరల్, జులై 1, ప్రభాతవార్త:** నగరంలో టిటిడిసి భవనంలో సోమవారం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ప్రైడ్ ఇండియా అవార్డ్స్ చైర్మన్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వప్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రైడ్ ఇండియా అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య



అతిథులుగా ఫ్యామిలీ కోర్టు జిల్లా జడ్జి అర్చనకుమారి, ఎన్ఆర్ఐ ఫౌండేషన్, విశ్వహిందూ పరిషత్ చైర్మన్ బోనాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి అర్చన కుమారి మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవం డా.బి.సి.రాయ్ పేరు మీద జరపడం అలాగే ఉత్తమ సేవలందించిన వైద్యులకు ఆయన పేరు మీద నేషనల్ అవార్డు ఇవ్వటం చాలా సంతోషకరమైన విషయమన్నారు. డాక్టర్లు దేవుళ్లతో సమానం అని ఈ గౌరవం ఎప్పటికి నిలబెట్టుకోవాలని ఆమె తెలియజేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యూరో జర్జన్ డాక్టర్ జగదీష్, డాక్టర్ కావ్య, డాక్టర్ స్రవంతి గైనకాలజిస్ట్‌లను డా.బి.సి.రాయ్ నేషనల్ అవార్డులను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ, ఆయుస్మాన్ భారత్, ఖమ్మం జిల్లా సిఐటీ రాజశేఖర్, డా.గోపీకృష్ణ, శారద కాలేజి నర్సింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## నూతన చట్టాలపై నిరసన

**ఖమ్మం లీగల్, జులై 1, ప్రభాతవార్త:**



ప్రజావ్యతిరేక నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలిపివేయాలని కోరుతూ న్యాయవాదులు సోమవారం ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ చట్టాలను ఉద్దేశించి సీనియర్ న్యాయవాది వడ్డేల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ రోజు చీకటి రోజు అని వర్ణించారు. ఐఎల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్ మాట్లాడుతూ ఈ కొత్త క్రిమినల్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మూడు కొత్త క్రిమినల్ చట్టాలు సోమవారం నుండి అమల్లోకి వస్తున్నాయని, ఈ మూడు చట్టాలు బాధితులకు అనుకూలంగా ఉన్నాయని ప్రభుత్వం చెపుతుంది. కానీ అలా ఉన్నట్లుగా అనిపించడం లేదు. అందుకు ఉదాహరణగా ప్రథమ సమాచార నివేదికను పేర్కొనవచ్చన్నారు. కార్యక్రమంలో ఐఎల్ నాయకుడు పోట్ల మాధవరావు, కార్యదర్శి ఒరుగంటి శేషగిరిరావు, ఐలు నాయకులు ఏడునూతల శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వరరావు, ఎన్.నవీన్ చైతన్య, చింతనిప్పువెంకటేశ్, బిఆర్ఎస్ నాయకుడు బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణరావు, రాంమూర్తి, కాంగ్రెస్ లీగల్ నాయకుడు జమ్ముల శరత్ కుమార్‌రెడ్డి, పి.దానయ్య, ఆకుల శేఖర్‌బాబు, చెరుకుమల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వైద్యులకు వందనం

**త్రివేణిలో డాక్టర్స్‌డే వేడుకలు**

**ఖమ్మం విద్యావిభాగం, జులై 1, ప్రభాతవార్త:**



నేషనల్ డాక్టర్స్‌డే సందర్భంగా ఖమ్మం నగరం లోని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిదన్ చంద్రరాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీశ్రీనివాసం దంత వైద్యశాల డాక్టర్ ఎం.ప్రదీప్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ప్రదీప్‌కుమార్ విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్న వయస్సు నుంచే శారీరక ఆరోగ్యం పట్ల విద్యార్థిని విద్యార్థులు సరైన అవగాహన కలిగి ఉండాలని, నోరు, దంతాలు అనేవి మనిషి యొక్క ఆరోగ్యంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. కాబట్టి విద్యార్థిని విద్యార్థులు దంత సంరక్షణ కోసం సరైన పద్ధతిలో చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మానవజీవితం అనేకమైన అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకుని సతమతమవుతున్నప్పుడు ఆ శారీరక రుగ్మతలను తగ్గించి మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులకు మనమందరం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్ఓ-కాట్రగడ్డ మురళీ కృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీళ్ల విరోచనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.మాలతి**

**ఖమ్మం ప్రభాతవార్త:** జిల్లాలో (సోమవారం) జులై 1 నుండి ఆగస్టు 31వ తేది వరకు విస్తృతమైన నీళ్ల విరోచనాల వ్యాదుల నియంత్రణ కార్యక్రమం అమలు పరుస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.మాలతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి (0-5) సంవత్సరాలు పిల్లలు ఎంత మంది ఉన్నారు వారికి నీళ్ల విరోచనాల సమస్య ఉంటే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్, జింక్ మాత్రలు (వయస్సువారి దోసు ఇచ్చి) తగిన చికిత్సలు అందించటం వెంటనే వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పల్లెదవాఖాన్‌కు పంపి తగిన చికిత్సలు అందే విధంగా ఆషాలు, పారామెడికల్ సిబ్బంది చేస్తారని ఆమె తెలిపారు. అలాగే నీళ్ల విరేచనాలు ఎలా సంభవిస్తాయి, రాకుండా చేపట్టవల్సిన చర్యలు, చికిత్సలు గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తారని, ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైంది కావున వ్యాదులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని త్రాగునీటిని వేడిచేసి చల్లార్చిన తరువాత త్రాగాలని, ప్రతి



పాత్రపై మూతలు ఉంచి వేడివేడి పదార్థాలను తీసుకోవాలని ఆమె చెప్పారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి డయేరియా లాంటి వ్యాదులు రాకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాదికారులు, పారామెడికల్ సిబ్బంది, ఆషాలు ఈ కార్యక్రమాన్ని అన్ని చోట్ల అమలుపరచి పిల్లల్లో అతిసారం రాకుండా చూసి వ్యాధి రాకుండా నియంత్రణ కార్యక్రమాలు చేపటాలని ఆదేశించారు. అలా చేతులు ఎలా శుభ్రంగా ఉంచుకోవాలో, ఎలా కడగాలో మన సిబ్బంది ప్రజలకు చేసి చూపించాలని, నిలువ పదార్థాలను వాడకుండా ఉండేందుకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు.

## ఉద్యోగ విరమణ పొందిన వారికి ఘనంగా సత్కారం

**క్రైం ఖమ్మం, జులై 1, ప్రభాతవార్త:**



విధి నిర్వహణలో పూర్తికి ఆదర్శంగా నిలిచి ఉద్యోగ విరమణ పొంది పోలీసు అధికారులు వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదని జిల్లా పోలీసు కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పలువురిని ఆయన పూలమాలలు, శాలవాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం విభాగాల్లో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగ బాధ్యతలు తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను అభినందించారు. వారి భావిజీవితం సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. శాఖ పరంగా పదవి విరమణ పొందిన వారందరికి రావాల్సిన బెనిఫిట్స్ త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో సిఎస్‌బిఎస్‌ఐలు, ఎం.అప్పారావు, జి.గోపాలకృష్ణ, ట్రాఫిక్ ఎస్సై ఏ.విష్ణుమూర్తి, ఖమ్మం త్రీటౌన్ ఎస్‌ఐ కె.సుబ్బారావు, ఏఆర్ఎస్ఐ డి.ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పి.కృష్ణయ్య, పి.అప్పారావు, సిహెచ్.రంగాచార్యులు కలరు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్, ఏఆర్ఏసిపి సుశీల్‌సింగ్, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ నిర్వాహకులు వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకి త్వరితగతిన పరిష్కారం

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**ఖమ్మం, జులై 1, ప్రభాతవార్త:**



ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి, సంబంధిత అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల నుండి బోడ సత్రియా, తనకు పుట్టకోట గ్రామంలో సర్వేనెం.39లో 12కుంటల భూమి ఉన్నట్టు, పాస్‌బుక్ ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్‌ని అదనపు కలెక్టర్ చర్యలకై ఆదేశించారు. పెనుబల్లి మండల చౌడవరం నుండి గుర్రం వెంకటేశ్వరరావు తనకు వినికిడి లోపం ఉన్నట్లు ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవోని పరిశీలించి తగు చర్యకై ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ ఇవ్వలేదని, విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపగా జిల్లా విద్యాధికారిని తగు చర్యకై ఆదేశించారు. కారేపల్లి గ్రామం, సింగరేణి మండలం అలగడి పద్మ, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇనాం భూమి కబ్జాకు గురైనట్లు తిరిగి తమకు ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవోను విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక బ్యాంకు కాలనీ, ఖానాపురం హవేలి నుండి సామినేని వెంకటేశ్వర్లు తన కుమారైకు ఆధార్‌కార్డ్ కొరకు అప్లయి చేసినట్లు ఆధార్ అప్రూవ్ కానట్లు తెలుపగా తహశీల్దార్‌ను తగు చర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి ముదిగొండ నాగ అనిల్‌కుమార్, తాను మూగ చెవిటి వాడినని, డిగ్రీ చదివానని, ఉపాధి కోసం ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా ఉపాధి కల్పన అధికారిని తగు చర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం గ్రామం నుండి కొమ్ము ఉపేంద్రయ్య తనకు 2020-21లో ఎస్సీ యాక్షన్ ప్లాన్ కింద మంజూరై రుణానికి సబ్సిడి విడుదలకు కోరగా ఇడి ఎస్సి కార్పొరేషన్‌కి తగు చర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి డి.సంధ్య డబుల్ బెడ్‌రూం మంజూరుకు కోరగా తహశీల్దార్‌కి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జెడ్పి సిఈవో ఎస్.వినోద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ మహోత్సవం

**కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:** నగరంలో శ్రీ రంగా రంగారావు ఈశ్వరమ్మ దంపతులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో సుమారు 40 సంవత్సరాల సుదీర్ఘకాలం సేవలు అందించి తన విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అత్యంత క్రమశిక్షణతో నీతికి నిజాయితీకి నిలువుటద్దమై వృత్తికి అంకితమై నేడు పదవి విరమణ సందర్భంగా శ్రీరంగా రంగారావుకు అదే విధంగా భర్త విధి నిర్వహణ కొరకు తన వంతు సహకారాన్ని అందించిన ఉత్తమ ఇల్లాలై భర్తకు చేదోడు వాదోడుగా నిలిచిన ఈశ్వరమ్మలకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీకాంత్ వారిని ఘనంగా సన్మానించి వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటూ ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి వెంకట సుబ్బారావు, దేవరశెట్టి నాగమురళి, తైలోక్య, కొదుమూరు భద్రయ్య, బాబురావు, చేడే జనార్ధన్, వేముల సుధీర్ పాల్గొన్నారు.




# నాణ్యమైన వసతులతో పాటు విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం

## విద్యార్థులు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

పినపాక, జులై 01, ప్రభాతవార్త

వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతి సౌకర్యాలతో పాటు విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో గల ఎల్చిరెడ్డిపల్లి కస్తూరిబా బాలికల ఆశ్రహ పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు. పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని వసతి విద్యాలయంల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య, వసతి సౌకర్యాలను ఉచితంగా అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి పేదవానికి విద్య, వైద్యం ఉచితంగా అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం తయారు



చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భోజనం అందజేయాలని పాఠశాల హెచ్ఎంని ఆదేశించారు. పాఠశాలలోని భోజన శాల, విద్యార్థి వసతి గదులను పరిశీలించారు. గదుల్లో ఫ్యాన్లు, లైట్లు పని చేయకపోవడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే పాయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా ఐలాపురంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను కూడా సందర్శించారు. విద్యార్థుల కోసం తయారు చేసిన భోజనం పరిశీలించారు. వసతి గృమాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వారం పాఠశాలల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా చూడాలని సూచించారు. వసతుల కల్పనలో ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. పాఠశాలలు, హస్టల్ ప్రాంగణాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో డిసిడిఓ అన్నమణి, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర్లు, ఎంఇఓ వీరాస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ విజయకృష్ణ, కస్తూరిబా పాఠశాల ఎస్ఓ స్రవంతి పాల్గొన్నారు.

# పద్మశ్రీ రామచంద్రయ్య కుటుంబానికి రూ.2లక్షలు సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :



మణుగూరు మండలం బావి కూనవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పద్మశ్రీ సకిని రామచంద్రయ్య కుటుంబానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన సొంత నిధులు రూ. 2లక్షల నగదును సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రామచంద్రయ్య కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. తొలుత పద్మశ్రీ రామచంద్రయ్య చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటరీలకు పర్మినెంట్ నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :




మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో సోమవారం పినపాక నియోజకవర్గంలోని 11 మంది పంచాయతీ సెక్రటరీలకు పర్మినెంట్ నియామక పత్రాలు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్



ప్రసిడెంట్ వత్సవాయి కృష్ణంరాజు తల్లి సూర్యనారాయణమ్మ(90) మృతిచెందడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందజేయాలి

## -ప్రజావాణిలో వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :



మణుగూరు మండలం మల్లెపెల్లి గ్రామానికి చెందిన ఎస్‌కె నఫీజ్ పాషా సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌ను కలిసి మణుగూరు ఓసీలో భాగంగా ఇంటిని కోల్పోయాను తనకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని, ఇప్పించాలని కోరుతూ ప్రజావాణిలో అధికారులను కలసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# నష్టపరిహారం ఇవ్వాలి

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :

మణుగూరు మండలం తిర్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని అగ్రహారం గ్రామ రైతులు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌ను కలిసి మణుగూరు ఓసీ నుండి దుమ్మూ దూళీ, రసాయనాలు పడి మిర్చి తోటలకు పంట నష్టం బాగా జరిగిందని ఇప్పటికే ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకున్నామని దీనిపై వ్యవసాయ, కాలుష్య నివారణ అధికారి పంటలను పరిశీలించి నివేదిక అందజేశారని అయినప్పటికీ తమకు నష్టపరిహారం ఇవ్వలేదని వెంటనే ఇప్పించాలని కోరుతూ ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

# మహోన్నతమైనది వైద్య వృత్తి

## -మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాం సుందర్

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :



మహోన్నతమైనది వైద్య వృత్తి అని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాం సుందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి నందు నేషనల్ డాక్టర్స్ డే వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మనకు కనిపించే దేవుళ్లు డాక్టర్స్ అని ప్రాణాలు కాపాడేందుకు అహర్నిశలు శ్రమించి వైద్య సేవలు అందిస్తారని అన్నారు. అనంతరం ఆసుపత్రి డీవైసీఎంవో మేరీ కుమారిని ఘనంగా సన్మానించారు. వైద్యులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసచారి, ఎస్.రమేష్, అనురాధ, రాజేశ్వర్‌రావు, డాక్టర్లు శేషగిరిరావు, సురేష్, రవికుమార్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంటుల్లో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి బొగ్గు గనుల వేలంలో ద్వంద వైఖరికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేస్తుందని సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. సింగరేణి గనులను నామినేషన్ పద్ధతితో సింగరేణి సంస్థకు అప్పగించాలన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 3న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరుగుతుందని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని టీబీజీకేఎస్‌కు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం ఆయా గనులు, డిపార్టుమెంట్ల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గనులు, డిపార్టుమెంట్ల టీబీజీకేఎస్ నాయకులు పవన్‌కుమార్, ఇజ్రాయిల్, రామాచారి, నాగేశ్వరరావు, మస్తాన్, హరిప్రసాద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ ట్రాన్స్‌ఫార్మన్‌ను పరిశీలించిన బీహెచ్‌ఈఎల్ అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) నందు ఇటీవల పిడుగు పాటుకు పేలి కాలిపోయిన జనరేషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం భోపాల్ బీహెచ్ఈఎల్ అధికారులు సందర్శించి పరిశీలించారు. పిడుగు పడటంతో ట్రాన్స్‌ఫార్మర్ పేలి పెద్ద ఎత్తున మండలు ఎగసిపడి పూర్తిగా దగ్ధం కావడంతో పరిశీలించేందుకు ప్రత్యేకంగా భోపాల్‌ను బీహెచ్ఈఎల్‌కు చెందిన ఇంజినీయర్లు వచ్చి ట్రాన్స్‌ఫార్మర్ ఎంత మేరకు పిడుగు పాటుకు డ్యామేజీ అయిందో నివేదిక అందజేయనున్నారు. ఇప్పటికే కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి జెక్కో డైరెక్టర్(థర్మల్) లక్ష్మయ్య పూర్తిగా ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిని ఉంటే సుమారు రూ. 25 కోట్లు నష్టం వాటిల్లుతుందని తెలిపారు.

# ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి రూ.450 కోట్లు

**- కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మరో రూ.72.86 కోట్లు మంజూరు**

**- నగరాలకు ధీటుగా అభివృద్ధి చేసి చూపెడతా- విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని**

*కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.128.48 కోట్లు, విద్యానగర్ కాలనీలో డ్రైన్ల నిర్మాణానికి రూ.4 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రులతో శంకుస్థాపన చేసుకున్న అనతి కాలంలో ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి రూ.450 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఇతర అభివృద్ధి పనులకు మరో రూ.72.86 కోట్ల మంజూరు లభించిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలోనే సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలకు అనిశెట్టిపల్లి జాతీయ రహదారి 930పీ నుంచి పాల్వంచ వరకు సర్వారం, రామవరం, జగన్నాథపురం మీదుగా 30వ జాతీయ రహదారిని కలుపుతూ 25 కిలో మీటర్ల ఔటర్ రింగ్‌రోడ్డు రహదారి నిర్మాణానికి రూ.450 కోట్లు మంజూరయ్యాయని అన్నారు.



ఈ రహదారి నిర్మాణంతో జంట పట్టణాలకు ట్రాఫిక్ సమస్య పూర్తిగా తీరనుందని, భద్రాచలం పట్టణం వద్ద విజయవాడ - జగ్దల్‌పూర్ 30వ జాతీయ రహదారిని సుమారు 7 కిలో మీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు రూ.50 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా పాదచారులు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.64 కోట్ల మంజూరు లభించిందని, అదే విధంగా విజయవాడ - జగ్దల్‌పూర్ 30వ జాతీయ రహదారిలో కిన్నెరసాని నదిపై వంతెన నిర్మాణానికి రూ.20.22 కోట్లకు మంజూరు లభించిందని అన్నారు. వంతెన పనులు పూర్తి అయితే కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, నగరాలకు ధీటుగా అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, అన్నవరపు కనకయ్య, ఆళ్ల మురళి, కొండా వెంకన్న, నల్లమల వేణు, శరత్, కొత్వాల శ్రీనివాసరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, పూర్ణచందర్‌రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, నూనావత్ గోవిందు, యూసుఫ్, నేరెళ్ల రమేష్ పాల్గొన్నారు.

## బీఎంఎస్ కార్పోరేట్ జనరల్ బాడీ సమావేశం

**- కార్పోరేట్ ఉపాధ్యక్షుడిగా జీవీ కృష్ణారెడ్డి, కార్యదర్శిగా ఊట్ల గణేష్ ఎన్నిక**



*కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:*

స్థానిక కొత్తగూడెం బీఎంఎస్ భవన్‌లో సోమవారం నాడు కార్పోరేట్ ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడినడ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్ నాయక్, ఎస్‌సీకేఎంఎస్ ప్రధాన కారనయదర్శి పవన్‌కుమార్‌లు మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పోరేట్ కమిటీ, పిట్ కమిటీలను ఎన్నుకున్నారు. దాదాపు 60 మంది బీఎంఎస్ కార్యకర్తలు పాల్గొని కమిటీ ఎన్నిను నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా జీవీ కృష్ణారెడ్డి, కార్యదర్శిగా ఊట్ల గణేష్, జయింట్ సేఎక్రటరీలుగా రాంసింగ్, మోహన్ రావు, ఠాకూర్, చంద్రశేఖర్, తారాచంద్, కోశాఇకారిగా బాలకృష్ణ, ఆర్గనై జింగ్ సెక్రటరీగా రంజిత్, శివకుమార్, జాన్‌బాబు, రాజేంద్రప్రసాద్, నరే ష్, మహిళా కార్యదర్శిగా భవాని, సుందర్‌రావు, నరేష్‌కుమార్, సాంబ మూర్తి, రాజేష్, వీరయ్య, వడ్డికాసులు,శ్రావణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.





## ఏఎన్ఎంలకు మూమెంట్ ఆర్డర్స్ అందజేత

*కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:*



వరంగల్ జిల్లా నుంచి ఏఎన్ఎంగా విధులు నిర్వహించి మొత్తం ఐదుగురు సూపర్‌వైజర్లుగా ప్రమోషన్ పొంది జిల్లాలోని అశ్వారావుపేట, పినపాక, మణుగూరు, చంద్రుగొండ, రొంపెడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియామకానికి మూమెంట్ ఆర్డర్లను డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ సోమవారం అందజేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ... అందరూ సక్రమంగా విధులు నిర్వహించి జిల్లాను అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో ముందంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో టి.మోహన్, డిప్యూటీ డెమో ఎండీ ఫైజ్ మొహినుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ విజయ్‌కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ కుమారస్వామి, ధనుజ పాల్గొన్నారు.

## బొగ్గుబ్లాక్‌ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ నిరసన



*రుద్రంపూర్, జూలై 1 - ప్రభాతవార్త:*

బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణకు నిరసనగా కొత్తగూడెం ఏరియాలో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మైన్‌లు, ఓసీలు, డిపార్ట్‌మెంట్‌లలో కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణి సంస్థకు మాత్రమే కేటాయించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దీనిపై స్పందించాలని కోరారు. అనంతరం హెచ్‌వోడీలకు వినతి పనరతాలు అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, గడప రాజయ్య, కాగితపు విజయ్‌కుమార్, బూర్గుల రవికుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్, చంద్రశేఖర్, వెంకట్రావ్, ఎన్వీ రావు, గణేష్, అశోక్, సీతారాం, నరేందర్, రాజ్‌కుమార్, సత్యనారాయణ, రమేష్, సూరిబాబు, నాగరాజు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో రాజేష్‌కు సన్మానం



*కొత్తగూడెం అర్బన్, జూలై 1 - ప్రభాతవార్త:*

పట్టణానికి చెందిన యువ గజల్ కవి రాజేష్‌ను శ్రీశ్రీ కళావేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సూర్యాపేటలో జరిగిన 136వ జాతీయ శతాదిక కవుల సమ్మేళనంలో రాజేష్ పాల్గొని గజల్స్ ఆలపించారు. ఈ సందర్భంగా రాజేష్‌ను కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, తెరసం అధ్యక్షుడు, ప్రముఖ కవి, కాళేశ్వరం శంకరం, కొల్లి రమాదేవి, ఈశ్వరి, భూషనం చేతుల మీదుగా ఈ సన్మానం అందుకున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఘనంగా వైద్యుల దినోత్సవం



*కొత్తగూడెం సింగరేణి, జూలై1 - ప్రభాతవార్త:*

రోగులకు వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని సింగరేణి ముఖ్యవైద్యాధికారి సుజాత అన్నారు. జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సింగరేణి ప్రధానాసుపత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యవైద్యాధికారి మాట్లాడుతు డాక్టర్ బీసీరాయ్ అందించిన విశిష్ట వైద్యసేవలను స్మరించుకుంటూ యేటా జూలై 1న డాక్టర్స్ డే నిర్వహించుకుంటున్నామన్నారు. అత్యవసర సమయాల్లో బాద్యతగా వైద్యసేవలను అందిస్తున్న వైద్యులను ఆమె అభినందించారు. అనంతరం వైద్యులు ప్రతీజ్ఞలో పాల్గొన్నారు. ఉత్తమ సేవలను అందించిన డాక్టర్ ఏసీఎంఓ విక్టర్ వందనం, డీవైసీఎంఓ రవీంద్ర, డెంటల్ సర్జన్ అక్షయ్ కుమార్ సమంతాలను శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ముఖ్యవైద్యాధికారి సుజాతను వైద్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్టు మాలతి, డాక్టర్ శ్రీనివాసరావు, వైద్యులు, పాల్గొన్నారు.

## ఒప్పంద పద్దతిలో వైద్యనిపుణుల నియామకాలు

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై1 - ప్రభాతవార్త:*

వైద్యనిపుణుల నియామకాలకు అర్హత, ఆసక్తిని కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ డా.రవిబాబు తెలిపారు. జిల్లా పరిధిలోని మణుగూరు, చర్ల, అశ్వారావుపేట, భద్రాచలం, ఇల్లెందు పరిధిలోని ప్రభుత్వ దవాఖానాల్లో గైనకాలజి, అనస్థీషియా, రేడియాలజీ, పిల్లల వైద్యులు, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, జనరల్‌సర్జన్, భద్రాచలంలో ఐసీయూలో సేవలకు అనస్థీషియాలజిస్ట్, జనరల్ మెడిసిన్, పల్మనరీ మెడిసిన్ నిపుణులను ఒప్పంద పద్దతిలో నియామకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు వారి దరఖాస్తులను జూలై 10 సాయంత్రం 5గంటల వరకు కలెక్టరేట్ (ఐడీఓసీ)లోని తమ కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు కొత్తగూడెం.తెలంగాణ.గౌ.ఇన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

**- ఒప్పంద ఉద్యోగాల మెరిట్ జాబితా విడుదల**

జిల్లా వైద్యారోగ్యశాఖ గతంలో విడుదల చేసిన 73 ఉద్యోగాలకు మెరిట్ జాబితాను ప్రకటించారు. జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్, కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయ నోటీసుబోర్డులో ఉంచినట్లు ఆ శాఖ జిల్లా అధికారి భాస్కర్ నాయక్ తెలిపారు. అభ్యర్థులకు అర్హత పరీక్షలో వచ్చిన మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్‌ను అనుసరించి నియామక ప్రక్రియ ఉంటుందన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారులను చెప్పె మాయమాటలకు మోసపోవద్దని, ఎవరైనా అలాంటి ప్రయత్నాలు చేస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు.

## త్రివేణిలో డాక్టర్స్‌డే సంబురాలు

*లక్ష్మీదేవిపల్లి, జూలై 1 - ప్రభాతవార్త:*

స్థానిక త్రివేణి పాఠశాల విద్యార్థులు డాక్టర్స్ డే పురస్క రించుకొని పట్టణంలోని ప్రముఖ వైద్యులను గౌరవించారు. సందీప్ చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ రంగారావు, రాజశేఖర్ అయ్యప్ప, స్రవంతి హాస్పిటల్, ప్రవీణ్‌రెడ్డి ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్యులను త్రివేణి విద్యార్థులు కలిసి డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్స్ డే



*చంద్రుగొండ, జూలై 1 - ప్రభాతవార్త:*
జాతీయ డాక్టర్స్‌డే సందర్భంగా చంద్రుగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తనూజ, డాక్టర్ నవీన్‌కుమార్‌లను పీహెచ్‌సీ సిబ్బంది, లక్ష్మీ ఫార్మాసిస్టు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఎనలేని సేవలు అందిస్తున్న వైద్యులను కొనియాడారు. కరోన సమయంలో వైద్యులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వైద్యం అందించారని, వారి సేవలు మరువలేనివని అన్నారు. స్టాఫ్ నర్సు శంకరమ్మ, సూపర్‌వైజర్ ఇమాం, పద్మ, స్టాఫ్ నరుసలు లావణ్య, రమాదేవి, ఏఎన్ఎంలు ఉదయకుమారి, రమణమ్మ, భవాని, రాధ, పుల్లమ్మ, ఎల్‌టీ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, డీఈవో ప్రశాంత్, ఆశాలు, 102 సాయి, పుణ్యవతి, కుమారి, పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణానికి గ్రామస్తుల అంగీకారం



*చంద్రుగొండ, జూలై 1 - ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన చంద్రుగొండలో డ్రైనేజీ నిర్మాణానికి సదరు గ్రామస్తులంతా అంగీకారం తెలిపినట్లు సోమవారం జరిగిన చంద్రుగొండ గ్రామస్తుల సమావేశంలో తీర్మానం చేశారు. ఈ మేరకు తామంతా ఒప్పుకుంటున్నట్లు తీర్మానం కాపీని ఎమ్మెల్యేకు అందజేయనున్నారు. చంద్రుగొండ - జూలూరుపాడు రోడ్డుకు ఇరువైపులా ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లంకలవాలు వరకు డ్రైనేజీని నిర్మించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, రోడ్డు సెంటర్ నుంచి 22 అడుగులలో డ్రైనేజీని నిర్మించేందుకు ఆమోదిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 44 అడుగులు తీసుకునేందుకు ఇరువైపులా ఉన్న ఇళ్ల యజమానులు ఇష్టపూర్తిగా ఈ తీర్మానాన్ని రాసి సంతకాలు చేశారు. వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని వారంతా ఏకగ్రీవంగా కోరుతున్నారు.

# అనంతారం గ్రామంలో వైద్యశిబిరం



*జూలూరుపాడు, జూలై 1 - ప్రభాతవార్త:*
మండలంలోని అనంతారం గ్రామంలో జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు, జ్వరం ఉనన వారిని గుర్తించి మందులు అందించారు. 72 మందికి వైద్య పరీక్షలు చేయడం జరిగింది. వీరిలో ఏడుగురికి రక్త నమూనాలు తీసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం సావిత్రి, హెచ్ఏ కృష్ణ, ఆశాలు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతీ రైతుకు రైతుభరోసా అందించాలి: కొత్వాల



*పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:*
అర్హత కలిగిన ప్రతీ రైతుకు రైతుభరోసా పథకం వర్తింపజేయాలని డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకంపై అభిప్రాయ సేకరణలో భాగంగా సోమవారం పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ప్రభుత్వం అన్ని జిల్లాల్లోని రైతుల వద్ద నుంచి రైతు భరోసా పై వారు చెప్పిన సలహాలు, సూచనలు స్వీకరించి ప్రభుత్వానికి నివేదిక పంపుతారన్నారు. జిల్లా సహకార అధికారి ఖర్షీద్ మాట్లాడుతూ... ఈ ప్రత్యేక సమావేశంలో సలహాలు, సూచనలు చెప్పడం మంచి అవకాశమని, వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటారని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతులు దూళిపాల గోపాలకృష్ణ, పర్సా సురేందర్‌రెడ్డి, బాలినేని సత్యనారాయణ, కారం వెంకటేశ్వర్లు, కుక్క రత్తమ్మ, నెల్లెల కొమరమ్మలను శాలువ కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, శంభోశంకర్, కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, మైనేని వెంకటేశ్వరరావు, సామా జనార్ధన్‌రెడినడ, చౌగాని పాపారావులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



*పాల్వంచ టౌన్, జూలై 1 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్లను శాలువ కప్పి సన్మానించారు. డీసీహెచ్‌వో డాక్టర్ రవిబాబుకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజు దొర, వివిధ స్పెషాలిటీలకు సంబంధించిన డాక్టర్లను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జలీల్, కాల్వ భాస్కర్, అయితా గంగాధర్, మేరదమెట్ల వెంకటేశ్వరరావు, భట్టు మురళి నాయక్, పెంకి శ్రీను, కట్టా సోమయ్య, దొప్పలపూడి సురేష్, నరహరి, కొమరాజు విజయ్, మిర్యాల కమలాకర్, రాము నాయక్, భువన సుందర్‌రెడ్డి, రమేష్, ఒలపల్లి రాంబాబు, హరి, జల్లారపు నాగేశ్వరరావు, మంజూర్, ఆలీ, శనగ రాంచందర్, అరిగె గోపి, భూక్యా గిరిప్రసాద్ పాల్గొన్నారు.

# రైతుల కోసం సొసైటీలో వరి విత్తనాలు

*జూలూరుపాడు, జూలై 1 - ప్రభాతవార్త:*
జూలూరుపాడు సొసైటీ మండల రైతు సోదరుల కోసం సొసైటీకి వరి (బీపీటీ 5204) విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సొసైటీ అధ్యక్షుడు చీమలపాటి బిక్షం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క బ్యాగు 25 కేజీలు ధర రూ.1033 చొప్పున ఈ నెల 2వ తేదీ నుంచి రైతులకు విక్రయించనున్నట్లు తెలిపారు. వరి బీటీపీ 5204 విత్తనాలు కావాల్సిన వారు ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని రావాలని తెలిపారు.

# కొత్తగూడెం ఓఎస్డీగా పంకజ్ పరితోష్

*కొత్తగూడెం క్రైం, జూలై 1 - ప్రభాతవార్త:*
ఐపీఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియలో భాగంగా భద్రాచలం ఏఎస్పీగా విధులు నిర్వహిస్తున్న పంకజ్ పరితోష్‌ను బదిలీపై కొత్తగూడెం ఓఎస్డీగా నియమించారు. ఈమేరకు చీఫ్ సెక్రటరీ టూ గవర్నమెంట్ శాంతికుమారి నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వెంటనే ఆయన విధుల్లో చేరారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



*పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:*
జాతీయ డాక్టర్స్ డే, ఆడిటర్స్‌డేను పురస్కరించుకొని పాల్వంచలోని వాసవీ క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో సాయిసుదా హాస్పిటల్, విజయశేర్ హాస్పిటల్ అధినేతలు డాక్టర్ సుధాకర్, డాక్టర్ గోపీనందన్, డాక్టర్ అనూషలక్ష్మీ, ఆడిటర్స్ వెంకటరమణ, దుర్గారావు,. శేఖర్‌లను ఘనంగా సన్మానించారు. వారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవీ క్లబ్ కన్వీనర్‌చలువాది ప్రకాష్, దారా నరసింహారావు, వనిత వాసవీ క్లబ్ అధ్యక్షురాలు గుబ్బ దుర్గా, శ్రీదేవి, శ్రీలక్ష్మీ, చంద్రశేఖర్ విశ్వంబరి పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో హరి : కొత్వాల



*పాల్వంచ టౌన్, జూలై 1 - ప్రభాతవార్త:*
వైద్యులు దేవునితో సమానమని, ప్రాణాలను కాపాడే దేవుళ్లను గౌరవించడం మన కర్తవ్యం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. కొత్వల కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కంటేశ్వరరావు, డాక్టర్ సోమరాజుదొర, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్నగౌడ్, బద్ది కిషోర్, సాదం రామకృష్ణ, కాల్వ భాస్కర్‌రావు, కాపరినత వెంకటాచారీ, దొప్పలపూడి సురేష్, మధు, భూక్యా గిరిప్రసాద్, భువన సుందర్‌రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, పాంచందర్‌రావు, మస్నా శ్రీనివాసరావు, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, వాసుమళ్ల సుందర్‌రావు, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ఆత్మీయ సన్మానం

*పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని పాకాలపాటి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో శ్రీ సీతారామా కళ్యాణ మంటపంలో 28,29,30 తేదల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న కళాకారులను కొత్వాల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. పాల్వంచ వద్దగూడెంకు చెందిన ఖాసీం రంగస్థలం పౌరాణిక నాటకం సత్య హరిశ్చంద్రలోని వారణాసి సీన్స్లు, నక్షత్రునిగా, సత్యహరిశ్చంద్రుని బుజ్జి నాటకంలో ఒక ఘట్టాన్నిప్రదర్శించాడు. మరొక రంగస్థలం నటుడు పౌరాణిక సన్నివేశంలో నారధునిగా ఖాసీం శ్రీ వెంకటేశ్వరస్వామిగా రాంమోహన్‌రెడ్డి, భక్తునిగా బాష నటించడం జరిగింది. వీరి నాటక ప్రదర్శన అందరినీ అలరించాయి.

## సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది



**వైరా,జులై01,ప్రభాతవార్త:**
గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్‌డే నిర్వహించారు. గ్రేట్ విజన్ నూతన అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు మాట్లాడుతూ సమీజంలో వైద్య వృత్తికి ప్రాధాన్యత ఇతర వృత్తులకు లేదని అన్నారు. సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. వైద్యో నారాయణ అనే నానుడిని గుర్తుచేసూనత భగవంతుడు మనిషికి జీవాన్నిస్తే వైద్యుడు జీవానికి పునర్జన్మ అందిస్తారని సమాజంలో వైద్యుని దేవుడితో సమానంగా చూస్తారని అందుకే ఎంతో ప్రాముఖ్యత ఉందని వారు అన్నారు. జోన్ చైర్మన్ వుంద్రు వరలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ వృత్తి సమాజంలో దైవంతో సమానం అని అన్నారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ చంద్రకళ ప్రభుత్వ వైద్యురాలు తాతా విజయలక్ష్మి, లయన్స్ ఐ హాస్పిటల్ డాక్టర్ రవిచంద్రలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్‌రాయి, సెక్రటరీ జాలా పుల్లారావు, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, కె.గోపి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం మన బాధ్యత



**వైరా,జులై01,ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ పరిధిలో సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో సోమవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ మున్సిపాలిటీ కమీషనర్ వేణుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. కమీషనర్ వేణు మాట్లాడుతూ చెట్టు పెంచడం వలన ఎంతో ఉపయోగం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపాల్ కుసుమ, సానిటరి ఇన్స్‌పెక్టర్ సైదులు, వార్డు ఆఫీసర్స్, మెప్మా ఆర్‌పిలు, మున్సిపాలిటీ సిబ్బంది, స్కూల్ విద్యార్ధినిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో రైతు ఆత్మహత్య

**చింతకాని,జూలై 1, ప్రభాతవార్త :**





తనకున్న 3ఎకరాల భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని 2జెసీపీలు, 2ప్రోక్లైన్ ట్రాక్టర్లతో నా భూమిని మొత్తం సర్వనాశనం చేశారంటూ సెల్ఫీ వీడియో ద్వారా రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో సోమవారం చోటుచేసుకంది. కుటుంబీకులు, స్దానికులు తెలిపిన వివరాలు మేరకు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బోజడ్ల వీరభద్రం, బోజట్ల ప్రభాకర్‌రావులకు 7ఎకరాల పై చిలుకు భూమి ఉన్నది. ఈ భూమి మొత్తం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 276,277లో ఉన్నటువంటి బోజడ్ల ప్రభాకర్, వీరభద్రం పేరుతో ఉన్న 3ఎకరాల పై చిలుకు భూమి ఇదే గ్రామానికి చెందిన కొందరు నాయకులు, చెరువు సొసైటీ సభ్యులు నా స్వతం. నా పేరు నా ఉన్న భూమిని ఆక్రమించుకొని భూమి మొత్తాన్ని ప్రోక్లైయిన్, జేసీపీలు ద్వారా ట్రాక్టర్ మట్టి మొత్తంను బయటకు తరలించి సర్వనాశనం చేశారంటూ సదరు రైతు బోజడ్ల ప్రభాకర్ సెల్ఫీ వీడియోలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అనేకమార్లు రెవిన్యూ అధికారులకు తెలియజేసినా... గాని కనీసం పట్టించుకోలేదని, దీనిపై సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఆర్జీ చేసుకుంటానికి కలెక్టర్ కార్యాలయానికి వస్తే సమయం లేదని కలవడానికి వీలు లేదని అక్కడ ఉన్న సిబ్బంది చెప్పడంతో చేసేది ఏమి లేక అక్కడ నుంచి వెనుదిరిగి మార్గం మధ్యలో పురుగుమందు డబ్బా తీసుకొని పురుగుమందు తాగినటువంటి పరిస్దితిలో సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్ధలానికి చేరుకొని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే లోపు పరిస్దితి విషమించడంతో చనిపోవడం జరిగిందని వారు తెలిపారు. నా చావు ద్వారా మిగిలిన రైతులకు న్యాయం జరుగుతుందని వీడియోలో సదరు రైతు తెలిపారు. దీనికి బాధ్యులైన నాయకులను సంఘ సభ్యులందరినీ బాధ్యులు చేస్తూ ప్రభుత్వానికి తెలియజేసి శిక్ష వేయాలని నాకుటుంబానికి అండగా ఉండి ఆదుకోవాలని సెల్ఫీ వీడియోలో రైతు విజ్ఞప్తి చేసిన పరిస్దితులు లేకపోలేదు. ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలి....

**కారేపల్లి, జూలై 1,, ప్రభాతవార్త :**
అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ వర్తింప చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో సోమవారం మాట్లాడుతూ.... పంట పండించే ప్రతి రైతుకి, కౌలు రైతుకి, పట్టాలు లేని నాన్ ట్రైబ్స్ రైతులకి రైతు భరోసా కల్పించాలన్నారు. 2018 సంవత్సరం కంటే ముందు పహాని నకలు గతంలో ప్రభుత్వం జారీ చేసిన పాస్ పుస్తకాల ద్వారా తీసుకున్న రుణాలకు రైతు భరోసా కల్పించాలన్నారు. రైతులు పండించే పంటలకు పంటల భీమా వర్తింప చేయడంతో పాటు 2009 సంవత్సరం నుండి ఇప్పటివరకు రుణాలు పొందిన రైతులకు రూ. 2లక్షలు వరకు రుణమాఫీ ఇవ్వాలన్నారు. పోడు రైతులకు కనీసం 20ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. ఒకే ఆధార్ కార్డు నెంబరు ఇద్దరు, ముగ్గురి బ్యాంకు ఖాతాలకు అనుసంధానం కావటంతో అలాంటి వారికి మాఫీ నిధులు జమ కావటం లేదన్నారు. బ్యాంకులో ఖాతా తెరిచే సమయంలో ఆధార్ కార్డు లేని వారు తమ కుటుంబ సభ్యులు లేదా సమీప బంధువుల నెంబరు ఇవ్వటంతో ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాది హామీ పథకానికి రైతు వ్యవసాయానికి అనుసంధానం చేయాలి.

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి...

**కారేపల్లి, జూలై 1, ప్రభాతవార్త :**



హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఇటీవల అభం శుభం ఎరుగని 6ఏళ్ళ బాలికపై అత్యాచారం చేసిన కామాంధుడిని కఠినంగా శిక్షించాలని మహిళా కాంగ్రెస్ నాయకురాలు పప్పుల నిర్మల డిమండ్ చేశారు. కారేపల్లిలో సోమవారం ఆమె మాట్లాడుతూ... దేశంలో నానాటికి అల్యాచారాలు పెరిగిపోతున్నాయని, 60ఏళ్ళ ముసలమ్మ నుండి 6ఏళ్ళ చిన్నారి వరకు అత్యాచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. అత్మాచారం చేసిన వారికి కఠినమైన శిక్షలు పడేలా ఐపీసీ సెక్షన్‌లు తయారు చేయాలని అన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా విచక్షణ రహీతంగా బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన ఆ నరరూప రాక్షసుడిని సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని, ఆ మానవ మృగానికి కఠినంగా శిక్షఫడేలా చర్యలు తీసుకోవాలని నిర్మల డిమాండ్ చేశారు.

## సీనియర్ సిపిఎం నాయకులకు ఘన సన్మానం



**వైరా,జులై01,ప్రభాతవార్త:**
ప్రజా ఉద్యమాల్లో నిబద్దతతో 80 సంవత్సరాల పైబడిన వయసులో సీనియర్ కామ్రేడ్లు పనిచేయడం యువతకు ఆదర్శం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం అన్నారు. సిపిఎం వైరా మండల రాజకీయ శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా సోమవారం పాలడుగు గ్రామంలో తొలి తరం కమ్యూనిస్టు కార్యకర్తలు షేక్ అబ్దుల్‌రెహ్మాన్, షేక్ మౌలాలి, షేక్ యాకూబ్‌అలి, వనమా చిన్న సత్యనారాయణ, సూర్యదేవర శంకరయ్యలకు శాలువాలు కప్పి గ్రామ పెద్దలు శ్రీరామనేని శ్రీనివాసరావు, పొట్లపల్లి ఆగయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం మాట్లాడుతఊ 70 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు పార్టీలో చేరి 80, 90 సంవత్సరాలు పైబడిన వయసులో నేటికి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆదర్శ కృషి చేసిన వారి అడుగుజాడల్లో నేటి యువత ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, కిలారు శ్రీనివాసరావు, తూము సుధాకర్, సిపిఎం గ్రామ కార్యదర్శి షేక్ మజీద్, షేక్ షైహనాబీ, షేక్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ప్రత్యేక పూజల్లో మండల నాయకులు



**కారేపలి, జూలై 1, ప్రభాతవార్త :**
ద్వారబంధ ప్రతిష్టలో కారేపల్లి మండల నాయకులు మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీనునాయక్, దేగల ఉపేందర్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కారేపల్లి మండల కేంద్రంలో సోమవారం నూతనంగా నిర్మించిన గంగమ్మతల్లి ఆలయంలో ద్వారబంధ ప్రతిష్ట వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ దేవతగా పేరొందిన యాదవుల కులదైవమైన గంగమ్మతల్లి నూతన ఆలయాన్ని నిర్మించడం హర్షనీయమని అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను గైరవిస్తూ గ్రామ పెద్దలు కలిసికట్టుగా గంగమ్మ తల్లి ద్వారబంధ ప్రతిష్ట నిర్వహించడం హిందువుల ఐక్యతకు చిహ్నామని అన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామాన్ని కంటికి రెప్పల కాపాడాలంటూ ఆ తల్లిని వేడుకున్నామన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి ద్వారబంధ ప్రతిష్ట



**కారేపల్లి, జూలై 1,, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని సుబ్బయ్య కుంట చెరువు ప్రాంగణంలోని గంగమ్మతల్లి ఆలయంలో ద్వారబంధ ప్రతిష్ట సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవుల ఆరాధ్య దైవం (గ్రామ దేవత)గా భావించే గంగమ్మతల్లి గుడిలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ద్వారబంధ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో మామిడి తోరణాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు నాగసాయిశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా పీటలపై ఇమ్మడి తిరుపతిరావు, ఎంపీటీసీ రమాదేవి దంపతులు కూర్చుని ఆ గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ద్వారాబంధం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పూజలలో పాల్గొని ఆ తల్లిని వేడుకున్నారు. కొలిచిన వారికి కొంగుబంగారమైన ఆ గంగమ్మతల్లి ప్రతిష్ట వేడుకలలో యావులు అధిక సంఖ్యలో పాల్గొని పాడిపంటలు సమృద్ధిగా పండి, పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రమా పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లకు ఘన సన్మానం



తల్లాడ, జులై 01, ప్రభాతవార్త

డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఎలెక్ట్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ ప్రభుత్వాసుపత్రి నందు వైద్యులు ఐ. రత్నమనోహర్, బి. శ్రీకాంత్, హోమియో వైద్యులు డాక్టర్ నీలిమలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిస్క్ తీసుకుని ప్రాణాలు కాపాడే వైద్యులను ఘనంగా సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ కర్నాటి లక్ష్మారెడ్డి, డిస్ట్రిక్ట్ జీఎల్టి కోఆర్డినేటర్ దారా శ్రీనివాసరావు, డిసిలు మిట్టపల్లి నరసింహారావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, శీలం వెంకటరెడ్డి, కటికి వెంకటేశ్వరరావు, నంబూరు కనకదుర్గా ప్రసాద్, దగ్గుల ప్రభాకర్‌రెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, చేపల నరసింహారావు, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, తోట మురళి, దాసరి శ్రీను, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కఠినతరమైన నూతన చట్టాలు అమలుపట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై బి. కొండలరావు విజ్ఞప్తి

తల్లాడ, జులై 01, ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా జులై 1 నుండి పోలీస్‌శాఖలో నూతన చట్టాలు అమలవుతున్నాయని, వీటి పట్ల నేరగాళ్ళు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్సై బి. కొండలరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఐపిసి, సిఆర్‌పిసి, ఐఈఏ చట్టాలు ఉండేవని, వాటి స్థానంలో మరో మూడు కొత్త చట్టాలు వచ్చినట్లు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్ (బీఎస్ఏ) తదితర చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. ఈ చట్టాలతో బాధితులకు సత్వర న్యాయంతో పాటు దర్యాప్తు చేసే అధికారిపై మరింతను బాధ్యతను పెంచాయన్నారు. 33 నేరాల్లో గతంలో కంటే పెంచారని, 83 నేరాల్లో జరిమానా పెంచినట్లు వివరించారు. 23 నేరాల్లో కనీస శిక్ష అమలుచేస్తున్నట్లు తెలిపారు. సాక్షులు, నిపుణులు, నేరస్థులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టునందు హాజరు కావచ్చన్నారు. ప్రస్తుతం శిక్షలు కఠినంగా ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకసారి నేరం చేసిన వ్యక్తి మరోసారి అదే నేరం చేస్తే ఆ వ్యక్తిపై కఠినంగా శిక్షలు ఉంటాయని ఎస్సై వెల్లడించారు.

### డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు " గిఫ్ట్ స్కీం "

### డీలక్స్ బస్సుల్లో లక్కీ డీప్ బాక్స్‌లు ఏర్పాటు

సత్తుపల్లి, జులై 1, ప్రభాతవార్త:



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్నటువంటి డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళలకు గిఫ్ట్ పథకాన్ని నూతనంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సత్తపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ తెలిపారు. సోమవారం డిపోలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ డీలక్స్ బస్సుల్లో మహిళా ప్రయాణికులు ఆదరించేందుకే ఈ పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టినట్లు ఆమె తెలిపారు. సత్తుపల్లి నుండి విజయవాడ రూట్‌లో 6 డీలక్స్ బస్సులు ఏర్పాటు చేశామని, వాటిలోప్రయాణించే మహిళా ప్రయాణికులు వారి ప్రయాణం ముగిసిన తరువాత వారి వద్ద ఉన్న టికెట్టు వెనుక పేరు, ఫోన్‌నెంబర్ రాసి బస్సులో డ్రైవర్ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన గిఫ్ట్ స్కీం బాక్సులో టికెట్లు వేయాలని ఆమె కోరారు. ప్రతి 15 రోజులకు ఒక సారి రీజియన్ స్థాయిలో ఖమ్మంలో విజేతలను ప్రకటించి ముగ్గురు విజేతలకుఈ ఈ బహుమతులు అందజేయనున్నట్లు డిఎం రాజ్యలక్ష్మీ తెలిపారు. మహిళా ప్రయాణికులు డీలక్స్ బస్సులను ఆదరిస్తూ వాటిల్లో ప్రయాణం చేసి ఈ గిఫ్ట్ బహుమతులు పొందాలని ఆమె సూచించారు. ఆమెతో పాటు అసిస్టెంట్ ఇంజనీర్ సిలివేరు సాహితి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న డబ్బు బాధితునికి అప్పగింత



కల్లూరు, జులై 01, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన వేల్పుల సంపత్‌కుమార్‌ను గుర్తు తెలియని సైబర్ నేరస్తులు మోసం చేసిన డబ్బులు ఆన్‌లైన్ ద్వారా కాజేయగా పోగొట్టుకున్న డబ్బులను గత నెలలో జరిగిన లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించి కోటెక్ మహేంద్ర వారి డిమాండ్ డ్రాఫ్ట్ బాధితుడికి అందజేసినట్లు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి సిహెచ్ఆర్‌వి. ఫణిందర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు వారికి ధన్యవాదాలు తెలిపారు. సైబర్ క్రైమ్ నగదు పోగానే వెంటనే పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## పుల్లయ్యకు నివాళులర్పించిన సిపిఐ నాయకులు



కల్లూరు, జులై 01, ప్రభాతవార్త

కల్లూరులో సాక్షి దిన పత్రిక విలేకరి తండ్రి గంగుల పుల్లయ్య దశదిన కర్మకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, కౌన్సిల్ సభ్యులు గాదే లక్ష్మీనారాయణ హాజరై పుల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ ఉద్యోగిగా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు నాగా సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు వేము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫుల్ వీల్స్‌తో రోడ్డెక్కితే ట్రాక్టర్ సీజ్

### - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

### - ట్రాక్టర్ యజమానులకు ఎస్ఐ షాకీర్ హెచ్చరిక

కల్లూరు, జులై 01, ప్రభాతవార్త



మండలంలో ట్రాక్టర్ యజమానులు ఎవరైనా ఫుల్ వీల్స్‌తో తారు రోడ్డు ఎక్కి వాహనాలు నడిపితే అట్టి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై ఎస్‌కె. షాకీర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్న తరుణం నందు దమ్ములు చేయడానికి ఉపయోగించే ట్రాక్టర్ దమ్ము చక్రాలతో పనిచేస్తుంటారు. ఎవరైతే దమ్ములు చేస్తున్నారో ఫుల్ వీల్స్ తీసుకువెళ్ళేటప్పుడు ఇంటి దగ్గర ట్రాక్టర్ల మీద తీసుకుని వెళ్ళి పని ప్రదేశంలో దించుకోవాలని ఆయన తెలిపారు. ఫుల్ వీల్స్ చక్రాలను తారు రోడ్లపై నడపవద్దని ఆయన తెలిపారు. ఈ వర్షాకాలం సీజన్ అయ్యేంత వరకు ఎవరు రోడ్లపై తీసుకురాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆదేశాలు నిర్లక్ష్యం చేసి పట్టించుకోకుండా ఉన్నట్లైతే వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ దృష్టిలో పెట్టుకుని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు సహకరించాలని ఆయన కోరారు.

### శ్రీ దుర్గ వీల్ కేర్ యజమాని దివాళా పిటిషన్ దాఖలు

ఖమ్మం లీగల్, జులై 1, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెంనకు చెందిన గంట గోవర్ధన్ మొత్తం 18మందిని ప్రతివాదులుగా చూపిస్తూ మొత్తం రూ.52,48,000/-లకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. దివాళా దారుడు శ్రీదుర్గ వీల్ కేర్ అనే పేరుతో చక్రాలు, కార్‌కు సంబంధించిన డికార్స్ వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారంలో పెట్టుబడి కోసం బంధువులు దగ్గర, స్నేహితులు దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని ఈ వ్యాపారంలో పెట్టుబడి పెట్టడంతో నష్టం రావడంతో రుణదాతల నుండి ఒత్తిడి అధికమవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో మొత్తం 18మందిని ప్రతివాదులుగా చూపిస్తూ, తన న్యాయవాది అయిన భూక్య రమేష్ ద్వారా ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశాడు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ఆదివాసీ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం



పెనుబల్లి, జులై 01, ప్రభాతవార్త

మండల పరిధిలోని చౌడవరం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నివాసముంటున్న ఆదివాసీ కుటుంబాలకు సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చింత కిరణ్ కుమార్ తన వాహనంలో వారి మధ్యకు వెళ్ళి ప్రతి గృహాన్ని సందర్శించి అవసరమైన వారికి చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాశరావు, ఎఎన్ఎం కుమారి, నాగమణి, ఆశాకార్యకర్తలుదేవమణి, నాగలక్ష్మి, రజని, రమాదేవి పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సౌకర్యం కల్పించాలి



పెనుబల్లి, జులై 01, ప్రభాతవార్త

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సౌకర్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు రిటైర్మెంట్ ప్రకటిస్తూ వేముల శ్రీనివాసరావుకి ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మిద్దే స్వామి అధ్యక్షతన జరిగిన ఏర్పాటు చేసిన సన్మాన సభలో చలమాల విఠల్ పాల్గొని మాట్లాడుతూ రిటైర్మెంట్ అయిన తరువాత కూడా తన తాను ప్రతి విషయంలో కూడా హమాలీ కార్మికులతో కలిసి మెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు ఆచంటి శ్రీనివాసరావు వేముల శ్రీనివాసరావుకు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగా దామోదర్‌రావు, తేజావత్ రాములు, మిద్దే చెన్నారావు, నాగయ్య, మల్లెల వెంకటేశ్వర్‌రావు, ప్రసాద్, సత్యం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా వైద్యుల దినోత్సవం



కల్లూరు, జులై 01, ప్రభాతవార్త

ఏఐటియూసి ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు నవ్యకాంత్, మౌనికలను సన్మానించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ పోయే ప్రాణాన్ని రక్షించే శక్తి వైద్యులకు మాత్రమే ఉందని, రోగుల పాలిట దేవుళ్ళుగా ఉండే వైద్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు, నాయకులు దామాల దయాకర్‌రావు, ఆసుపత్రి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన గుమ్మడవెల్లి



**కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:**

అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో గుమ్మడవెల్లి విజయం సాధించారు. ఖమ్మం వాసవి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుని పదవి కోసం ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీలో ఉండగా మొత్తం పోలైన ఓట్లు 2264 గుమ్మడవెల్లి శ్రీనివాస్ 241 ఓట్ల మెజారిటీతో తన సమీప ప్రత్యర్థి వీరవెల్లి రాజేష్ మీద విజయం సాధించడం జరిగింది. గుమ్మడవెల్లి శ్రీనివాస్ 1075 ఓట్లు పోలవగా,వీరవెల్లి రాజేష్‌కి 834, పెనుగొండ ఉపేందర్‌రావుకు 344, చెల్లని ఓట్లు 11 ఓట్లు నమోదైనవి. ఖమ్మం నగరంలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్న కూడా 2264 మంది హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల గుమ్మడవెల్లి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. విజయవంతం అయిన అనంతరం గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తన గెలుపు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తనకు ఓటువేసి గెలిపించిన ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు ఓటింగ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదరి, సోదరీమణులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రెండు సంవత్సర పదవికాలంలో ఇంతకు ముందు కార్యవర్గం సేవా కార్యక్రమాలు అన్నింటిని తప్పకుండా జరిగేటట్లు చూస్తానని అవే కాక ఇంకా ఆర్యవైశ్య సోదరులు ఏమైనా సమస్యలు ఉండి మా దృష్టికి తీసుకువస్తే మాపరిధిలో తగు సహాయం అందజేస్తామని అన్నారు. ఎన్నికలను ఖమ్మంజిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు ఆద్వర్యంలో ఎలక్షన్ ఆఫీసర్లుగా జిల్లా జగన్మోహన్‌రావు, వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో పరిశీలకులుగా నరసింహమూర్తి, నూకల శ్రీనివాస్ వ్యవహరించారు.

## బ్రెయిన్ డెత్ కుటుంబానికి చేయూత

**కార్పొరేషన్,జులై 1, ప్రభాతవార్త:**



ఖమ్మంనగరంలోని రోటరీనగర్‌లో నివశిస్తున్న బ్రెయిన్‌డెత్ కుటుంబానికి మన చేయూత గ్రూపు సభ్యులందరూ సహకారంతో ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. మానవత్వం చాటుకున్న గ్రూపు నిర్వహకులు చాగంటి శేషయ్య,సామినేని సత్యం సహకారంతో బ్రెయిన్‌డెత్‌తో మృతిచెందిన మృతుడి కుటుంబ సభ్యురాలు జ్యోతి ఫ్యామిలికి రూ.16,000/-లు నగదు అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అప్పన్నకింద చేయూత అందించిన మన చేయూత గ్రూప్ సభ్యులందరికి బాధ్యత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

## మహోన్నత జీవనానికి సోపానం గురత్వం ఖమ్మం పీఠం బిషప్ సగిలి ప్రకాష్

**ఖమ్మం కల్చరల్, జులై 1, ప్రభాతవార్త:**

మహోన్నత జీవనానికి గురుత్వం సోపానమని ఖమ్మం పీఠం ఆర్‌సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. ఆర్‌సియం చర్చ్‌లో వేడుకగా జరిగిన ప్రాన్సిస్ ఆంథోని రాజ్ గురు పట్టాభిషేకం మహోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత సంప్రదాయసిద్దంగా దేవుని వాఖ్యలతో అంతోని రాజ్ గురత్వ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. సంగీత బృందంతో కలిపి గాయని గాయకులు పలు రకాల మధురమైన ఆధ్యాత్మిక గేయాలను వీణులవిందుగా అలపించారు. బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ గురుత్వ వేడుకను దశలవారీగా క్రమ పద్ధతిలో నిర్వహించడంతో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది. అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ గురుత్వం పొందడం అనేది దేవుడిచ్చిన వరమని పేర్కొన్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్ గుడ్ పెషర్డ్ చర్చిలో 2009లో ఏసుప్రభు అధ్యాత్మిక సన్నిదిలో అధ్యాత్మిక చింతనతో శిక్షణ పొంది 2016లో అంథోనిరాజ్ ఈ శిక్షణ పూర్తి చేసి 2017 నుంచి ఉపగురువుగా దైవ సేవలు ఖమ్మం పీఠంలో అందిస్తున్నారని వివరించారు. ప్రస్తుతం బాణాపురంలో సెయింట్ ప్రాన్సిస్ చర్చ్‌లో ఉపగురువుగా బాధ్యతలు నిర్వహిస్తూ గురు పట్టాభిషేకం కరుణగిరిలో పొందారని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పేర్కొన్నారు. ఇప్పటి నుంచి పూర్తికాలపు గురువుగా అధ్యాత్మిక సేవల్లో పాల్గొంటారని చెప్పారు. ఏసుప్రభు బోదనలు అందరికి శిరోధార్యం అని ఆయన చూపిన మార్గంలో పయనించడం ద్వారా నూతన ఉత్తేజాన్ని పొందుతామని బిషప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పీఠం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి మత గురువులు, మఠకన్యలు, విశ్వాసులు ఈ వేడుకల్లో హాజరయ్యారు.

## పండితాపురం పశువుల సంత వేలం పాట 3వ సారి వాయిదా.....



**కామేపల్లి, జూలై 1, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరు గాంచిన కామేపల్లి మండలం పండితాపురం శ్రీ కృష్ణప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు 3వ సారి వాయిదా వేశారు. కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణప్రసాద్ పశువుల సంత వేలం పాట 9నెలలకు సోమవారం నిర్వహించారు. వేలం పాటలో కనీస మద్దతు ధర రాలేదని వాయిదా వేశారు. ఈ వేలం పాటలో ముగ్గురు గిరిజనులు భూక్య వీరన్న, శంకర్, బి శ్రీనులు పాల్గొన్నారు. వేలం పాట రూ. 1కోటి 46లక్షల 10వేలకు భూక్యా వీరన్న పాడారు. కనీస మద్దతు ధర రూ. 1కోటీ 84లక్షల 70,646లు రాలేదని అధికారులు సంత వేలం పాటను ముచ్చటగా 3వ సారి వాయిదా వేశారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి రూరల్ సీఐ బి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా వాయిదా పడిన సంత వేలం విషయంను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటీ సీఈవో టి నాగలక్ష్మి, స్దానిక ఎంపీడీవో జి రవీందర్, ఏన్కూరు, ఖమ్మం రూరల్, రఘునాధపాలెం మండలాల పంచాయితీ ఆఫీసర్లు జీవి నారాయణ, రాజారావు, శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రు, వివిధ గ్రామ పంచాయితీల కార్యదర్శులు కోటేశ్వరరావు, పెంద్ర అనిల్‌కుమార్, రమేష్, సురేష్, రాజేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మీ వెంటే నేనుంటా ఎవరు అధైర్యపడొద్దు ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి తుమ్మల



**రఘునాథపాలెం,జులై 1, ప్రభాతవార్త:**

సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మీ వెంటే నేనుంటానని ఎవరు అధైర్యపడద్దని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జోలి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. సోమవారం సాయంత్రం రఘునాథపాలెం మండలం జంట గ్రామాలైన రేగులచలక, కోయచలక గ్రామాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల సభలో ప్రసంగించారు. ఈ సందర్బంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎడపల్లి సత్యం ఇంట్లో జరిగిన తేనేటి విందుకు హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ గత ఎన్నికల్లో తనను ఆదరించి కడుపులో పెట్టుకొని గెలిపించిన మీ రుణం తీర్చుకోలేని పేర్కొన్నారు. అభివృద్ది ద్యేయంగా తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందని కార్యకర్తలను, నాయకులు కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. మండల సమగ్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని తన నియోజకవర్గ పరిధిలోని ఏకైక మండలం కావడంతో అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. ఈ గ్రామాల్లో మంత్రి రాకను



పురస్కరించుకొని మహిళలు ఎదురేగి నుదుట తిలకం దిద్ది స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూక్య గౌరి, జెడ్పీటిసి మాలోత్ ప్రియాంక, నాయకులు ఎండపల్లి వెంకటేష్, మాదంశెట్టి హనుమంతరావు, ఎండపల్లి జగన్, గుత్తా వెంకటేశ్వరరావు, తాతా రఘురాం, మలీదు జగన్, వంకాయలపాటి వేణు,దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, చెరుకూరి పూర్ణ,బోయినపల్లి లక్ష్మణ్, తుపాకుల వెలగొండ స్వామి, చోటేబాబా సంపత్ సాయి చెరుకూరి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టాలి



**నేలకొండపల్లి, జూలై 1 ప్రభాతవార్త:**

ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. సీజనల్ వ్యాధులు నివారణ కోసం గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సులను నిర్వహించాలని ఆయన చెప్పారు. సోమవారం నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్యకు మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తిసుధాకర్ ఆధ్వర్యంలో బిజేపి నాయకుల బృందం వినతిపత్రం అందచేసారు. అనంతరం, పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలలో విషజ్వరాలు ప్రభలకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యల పై ప్రతి గ్రామంలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్, మండల బిజేపి నాయకులు బాజా రామకృష్ణ, పిట్టల సూరిబాబు, కందికొండ రమణ, గండారపు వెంకటేశ్వర్లు, దూదిపాళ్ళ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా ఇవ్వండి



**నేలకొండపల్లి, జూలై 1 ప్రభాతవార్త:**

పది ఎకరాల లోపు భూములు ఉన్న రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం వర్తింప చేయాలని, దీని వలన రైతులు అందరికి న్యాయం జరుగుతుందని పలువురు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకం గురించి రైతుల సూచనలు, సలహాలను తీసుకునేందుకు సోమవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు స్దానిక పిఏసిఎస్ ఆధ్వర్యంలో మహజనసభ జరిగింది. ఈ సభలో మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధేశాల మేరకు రైతు భరోసా పథకం అమలు విషయమై రైతులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆమె చెప్పారు. ఇన్‌కంటాక్స్ చెల్లించే వారిని, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసా పథకం వర్తింప చేయవద్దని కొందురు రైతులు చెప్పారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని, ధాన్యంకు కింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని వారు కోరారు. డిప్యూటి రిజిస్ట్రార్ నీరజ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు శ్రీదేవి, జి.కళ్యాణి, ఏ.శంకర్, సొసైటీ పాలకవర్గ సభ్యులు మైసా శంకర్, నున్నా అనీల్, తీగ రమణయ్య, సొసైటి సిఇవో ఖమ్మం వెంకటేశ్వర్లు, సిబ్బంది కనపర్తి నాగేందర్, రైతులు ఏటుకూరి రామారావు, జివి కృష్ణప్రసాదు, నెల్లూరి స్వామి, ఖమ్మం కాంతారావు, ఏఇవోలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంలో అధికారులకి

# బాధ్యత లేకుండా పోయింది



**ఆయా శాఖల రూల్స్ పాటిస్తూ పనులు చేయండి**

**ఫారెస్ట్, రెవిన్యూ, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**రఘునాథపాలెం మండల అధికారుల సమీక్షలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, జులై 1, ప్రభాతవార్త:**
రోడ్ల వెంట నాటే మొక్కల ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులేవరికి బాధ్యత లేకుండా పోయింది. ఆర్అండ్‌బి అధికారులు నాటే మొక్క రోడ్డుకు ఇరువైపులా ఎంత దూరంలో నాటాలని ఖచ్చితమైన నిబంధన పాటిస్తే ఎదిగిన చెట్టును నరికే అవసరం ఉండదు. ఎదిగిన చెట్టు విద్యుత్ తీగలకు తగులుతోందని, రోడ్డుకు అనుకుని ఉన్న భూమిలో నుంచి పైప్‌లైన్ తీసే క్రమంలో చెట్లను పూర్తిగా నరకేస్తున్నారు. అసలు మొక్కలు ఎందుకు కొనుగోలు చేస్తున్నాం...? ఎందుకు నాటుతున్నాం...? ఎందుకు నరకుతున్నామో తెలియకుండా అధికారులు బాధ్యత లేకుండా పనిచేయడం పట్ల రాష్ట్ర వ్యవసాయశాఖ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల అభివృద్ధి అధికారుల సమీక్ష సమావేశం ఎంపిపి భూక్య గౌరి, జెడ్పిటిసి ప్రియాంక అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. రివ్యూలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత రివ్యూ ప్రోగ్రెస్‌ను మండల తహశీల్దార్ లూథర్ విల్సన్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఎన్ని రకాల భూములు ఉన్నాయి వాటి పూర్తి వివరాలను ఇవ్వాలని తహశీల్దార్‌కు మంత్రి చెప్పారు. పోడు పట్టాల కోసం విద్యుత్ పోల్లు, పర్మిషన్ కొరకు రైతులను ఆఫీస్‌ల చుట్టూ తిప్పొద్దని మంత్రి సంబంధిత రెవిన్యూ,ఫారెస్ట్, విద్యుత్ అధికారులకు మంత్రి సూచన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ ఫలాల అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. సమీక్షలో మంత్రి రెవిన్యూ, విద్యుత్, వ్యవసాయం, విద్య పంచాయితీరాజ్, వైద్యం, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, స్త్రీ శిశు సంక్షేమ గిరిజన సంక్షేమ,పశు సంవర్ధక ఎక్సైజ్, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ధరణిలో 250 పెండింగ్ ఫైళ్లు ఉన్నట్లు వారంలోగా అన్ని ఫైళ్లను పరిష్కరించాలన్నారు. పోడు భూముల సమస్యలు రెవిన్యూ, అటవీశాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. మండలంలోని ఎన్ని ఇండ్ల పట్టాలు ఇచ్చింది, ఎంత మంది ఇండ్లు కట్టుకున్నది. ఎంత మంది ఇతరులకు అమ్మినది పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్‌కు సంబంధించి స్థంబాలు, ట్రాన్సార్మర్స్ అప్ గ్రేడ్ చర్యలు చేపట్టి, విద్యుత్ సరఫరా నాణ్యతతో చేయాలన్నారు. మండలంలోని అవసరమైన బిటి రోడ్లు, ప్రస్తుతమున్న బిటి రోడ్ల రెన్యువల్ పనులు పూర్తి చేయాలన్నారు. ఎన్ని డొంక రోడ్లు అడుగుతున్నారు. నిర్మాణానికి ఎంత ఖర్చు వివరాలు సమర్పించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మండలంలో విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా వున్నట్లు లాభదాయక వ్యవసాయంపై రైతులకు అవగాహ కల్పించాలన్నారు. వెదజల్లే పద్ధతిఇ రైతులు పాటించేలా చూడాలన్నారు. పామాయిల్ పెంపకాన్ని ప్రోత్సహించాలని మొక్కలు వేసుకున్న వారికి సబ్సిడి వెంటనే అందజేయాలని అన్నారు. కూరగాయలు పండించే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. కూరగాయల మార్కెటింగ్ ఏసి వాహనాలు అందజేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని రూ.55కోట్ల బ్యాంక్ లింకేజి రుణ లక్ష్యాన్ని ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. మండలంలో 51పాఠశాలలు ఉన్నట్లు, 3101 మంది విద్యార్థులు ఉండగా, పాఠ్యపుస్తకాలు ఒక జత యూనిఫామ్ అందజేసినట్లు తెలిపారు. మరో యూనిఫామ్ జత త్వరితగతిన అందజేయాలన్నారు. స్వంత అంగన్‌వాడీలకు మిషన్ భగీరథ నీరు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని మంత్రి తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహారీ గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. కిడ్నీ సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు దీనిపై నివేదిక సమర్పించాలన్నారు. 4లైన్ల రోడ్లు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, మీడియన్లలో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. అన్ని గ్రామాల్లోని ఓహెచ్ఎస్ఆర్‌లకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందేలా చూడాలని, క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేయాలని ఆయన తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సీ నిర్మాణంలో వేగం పెంచాలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పశువులకు వ్యాదినిరోదక టీకాలు ఇవ్వాలని, పశువైద్యులు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. గొర్రెల అభివృద్ధి పథకం క్రింద ఎన్ని యూనిట్లు ఇచ్చింది, ఆ యూనిట్లతో గొర్రెలు ఎంత పెరిగింది నివేదిక సమర్పించాలన్నారు. శాఖలు చేపట్టుతున్న పనులు, పనుల పురోగతి, ఎంతకాలంలో పనులు పూర్తయ్యేది సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రఘునాథపాలెం ఆర్అండ్‌బి ఎస్ఇ హేమలత, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, పిఆర్ఇఇ వెంకట్‌రెడ్డి, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఎఫ్ఆర్ఓ రాధిక, సిడిపిఓ కవిత, వైద్యాదికారి డాక్టర్ బాలకృష్ణ, ఐటిడిఎ డిఇ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అధికారులకు కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాలు**

**కార్పొరేషన్, జులై 1, ప్రభాతవార్త:**
ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం 17 ఫిర్యాదులు రాగా వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇంతకు ముందు ప్రజావాణిలో వచ్చిన అన్ని ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయ లేదా అనేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులు పరిష్కారం కానివి ఉంటే అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చి వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ సంపత కుమార్, ఆర్వో శ్రీనివాసరావు, ఆర్ఐ జ్యోతి, వాసుదేవరావు, ఎస్ ఈ, అకౌంటెంట్, టిపిఎస్ నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

## మీ సేవలు మరువలేనివి...!!





**కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను ఘనంగా సత్కరించిన అధికారులు**

**ఖమ్మం,జులై 1, ప్రభాతవార్త:**
ఖమ్మం కలెక్టర్‌గా సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళుతున్న తాజా మాజీ కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను వివిదశాఖకు చెందిన అధికారులు వి.పి.గౌతమ్ దంపతులను ఘనంగా సత్కరించారు. సోమవారం రాత్రి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ వి.పి.గౌతమ్‌ను పూలమాలలు వేసి శాలువాలు కప్పి మెమెంటోతో ఘనంగా సన్మానం చేశారు. కలెక్టర్‌గా ఖమ్మంజిల్లాలో మీరు చేసిన సేవలు ఎప్పటికి మరువలేనివని, ఉద్యోగులను కిందిస్థాయి సిబ్బందిని అందరిని కలుపుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి చేసిన సేవలను ఉద్యోగులు కొనియాడారు.ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేయడంలో వి.పి.గౌతమ్ చూపిన చొరవ మరువలేని పలువురు ఉద్యోగులు కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించడంలో గౌతమ్ సార్ తీసుకున్న చర్యలు జిల్లాకు మంచిపేరును తీసుకవచ్చాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితంగా ఖమ్మంజిల్లాకు మంచి పేరు తీసుకువచ్చామని అది అందరికృషి ఫలితమేనని అన్నారు. నేను ఎక్కడ ఉన్నా నా అవసరం మీకు ఉంటే తక్షణమే స్పందించి మీ సమస్యల పరిష్కారానికి వెన్నంటే ఉంటానని అన్నారు. సుదీర్ఘకాలం ఈ జిల్లాలో పనిచేయటం గొప్ప అనుభవాన్ని అందించాలని, జిల్లా ప్రజలు కానీ రాజకీయ నాయకులు కానీ ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం అందరూ వారి శక్తి మేరకు చేసిన కృషి ఫలితంగానే ఖమ్మంజిల్లాకు మంచి పేరు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల జీవన ప్రమాణాలను పెంచాలి : జాతీయ కమిషన్ సభ్యుడు డా.పీపీ.వవా

**కొత్తగూడెం సింగరేణి, జూలై1 – ప్రభాతవార్త:**



పారిశుద్ధ్య కార్మికుల (సఫాయి కర్మచారి) జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ సభ్యులు డా.పీపీ.వవా అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సఫాయి కర్మచారి కార్మికుల సంక్షేమంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్, పా ఎన్‌వీకే.శ్రీనివాస్ సింగరేణిలో పారిశుద్ధ్య కార్మికులకు అందిస్తున్న జీతభత్యాలు, కల్పిస్తున్న సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలపై పవర్‌పాయింట్ ప్రదర్శనను ఇచ్చారు. అనంతరం జాతీయ కమిషన్ సభ్యులు డా.పీపీ.వవా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కనీస వేతనాలు, ప్రతి ఒక్కరికి సీఎంపీఎఫ్ ఖాతా, ఆస్పత్రిలో ఉచిత వైద్యసేవలు, పని ప్రదేశం కల్పిస్తున్న సదుపాయాలపై పారిశుద్ధ్య కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అఖిల భారత సఫాయి కర్మచారి సంఘం జాతీయ కార్యదర్శి భూపతి అప్పారావు కర్మచారి కార్మికులకు సంస్థ అందించాల్సిన సదుపాయాలపై కమిషన్ సభ్యుడు డా.పీపీ.వవా, సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్, పా, ఎస్‌వీకే.శ్రీనివాస్‌కు మెమోరాండం సమర్పించారు. నిబంధనలకు అనుగుణంగా సానుకూలంగా పరిశీలిస్తామని డైరెక్టర్ పా తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బీఆర్.దీక్షితులు, జీఎంలు సురేశ్‌బాబు, సూర్యనారాయణ, ఎన్.వెంకటేశ్వరరావు, సీఎంఓ సుజాత, డీజీఎంలు రాజశేఖర్, వైవీఎల్.వరప్రసాద్, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# బండారు చంద్రరావు ట్రస్ట్ సేవలు అమోఘం

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
బండారు చంద్రరావు (బీసీఆర్) ట్రస్ట్ సేవలు అమోఘమని భద్రాచలం శాసనసభ్యుడు డా. తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం డాక్టర్స్ డే పురస్కరించుకుని బీఆర్ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యం లో పట్టణంలోని వైద్యులను అభినందిస్తూ సన్మానం చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. కరోనా సమయంలో కరోనా ఐసోలేషన్ కేంద్రం నిర్వహించి అనేకమంది కరోనా బాధితులకు అమూల్యమైన సేవలను ట్రస్ట్ ద్వారా అందించారని కొనియాడారు. కరోనాతో చనిపోయిన వారి భౌతికకాయాలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారని, గోదావరి



వరదల సమయంలో వరద బాధితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపట్టారని అభినందించారు. అదేవిధంగా వైద్యుల సేవలను గుర్తించి సన్మానం చేయడం ఎంతో సంతోషపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి బీసీఆర్ ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్‌బాబు అధ్యక్షత వహించగా ట్రస్ట్ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడారు. భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రజల సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డా.ఏ.మోహన్‌రావు, కార్యదర్శి ముదిగొండ రామకృష్ణ, డా.పీ. రాజశేఖర్, డా.జీ.వీ.వీ. సుదర్శన్‌రావు, డా.జి. పుల్లయ్య, డా.విజయ రావు, డా.ఆర్. నారాయణ, డా.రమేష్‌చంద్ర, డా.కొడాలి లోకేష్, డా.పవన్‌రెడ్డి, డా.ఎం. సత్యం, డా.జయభారతి, డా.శ్రీక్రాంతి, డా.నీలిమ, డా.కృష్ణప్రసాద్‌లను సన్మానించగా ట్రస్ట్ సభ్యులు గడ్డం స్వామి, ఎన్.లీలావతి, వై.వీ.రామారావు, పీ.సంతోష్, డీ.సీతాలక్ష్మి, బీ.బీ.జీ.తిలక్, ఎన్.వీ.ఎస్. నారాయణ, కే.రమేష్, కే.శ్రీనివాసరావు, ఎస్.భూపేందర్, జీ.రామరాజు, రాధా, డీ.కనకశ్రీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించండి

**-గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌కు రైతుల మొర**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలోని భూ సమస్యలు పరిష్కరించాలని పట్టాలు రాని వారికి కొత్త పట్టా పాస్‌పుస్తకాలు అందించాలని కొంతమంది రైతులు గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని కొత్తూరు, దబ్బనూతుల, పెద్దకమలాపురం, అంజిపాక, నడికుడి, గంగోలు తదితర గ్రామాలకు చెందిన రైతులు కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూజారి సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్‌ను కలిశారు. సమగ్ర భూ సర్వే సమయంలో ఒకరి భూమి మరోకరికి పట్టాలు చేశారని, నిజమైన హక్కుదారులకు పట్టాలు రాక మండల రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. వెంటనే తమ భూ సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు వారు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన జిల్లాకలెక్టర్ భద్రాచలం ఆర్డీవోకు రాస్తూ సమగ్ర విచారణ చేసి రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోను ఆదేశించారు.

## పదవి ప్రజల కోసం ... వృత్తి కుటుంబపోషణ కోసం

**-వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
తాను ఒక మండలానికి ఎంపీపీ పదవి చేస్తూ ప్రజా సేవలో ఒక పక్క .. మరోపక్క కుటుంబ పోషణ కోసం జీవనాధారంగా బతుకుతున్న వ్యవసాయ పనులు చేసుకుంటూ పలువురు మన్ననలు పొందుతున్న దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి ఎంతోమంది ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచింది. దుమ్ముగూడెం ఎంపీపీగా పదవి బాధ్యతలు చేస్తున్న ఎంపీపీ రేసులక్ష్మి సోమవారం తన స్వగ్రామం వద్ద ఉన్న పొలంలో పలువురు కూలీలతో పాటు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై పలువురికి ఆదర్శంగా నిలిచింది. ఏజెన్సీ ప్రాంతంలోని ఎంతో మంది ప్రజాప్రతినిధులు తమ వృత్తి అయిన వ్యవసాయ పనులు చేసుకుంటూ పదవి కేవలం ప్రజాస్వామ్యం కోసమే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న తమ కుటుంబానికి వ్యవసాయం చేస్తూ కుటుంబసభ్యులకు చేదోడు, వాదోడుగా ఉంటున్నట్లు ఆమె తెలిపారు. పదవి కేవలం ప్రజల కోసం ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ఉంటుందని ఈ సందర్భంగా ప్రభాతవార్తకు ఆమె తెలిపారు.

## సీ వైద్యనిపుణురాలు డా.శ్రీనిధిసేవలు మరువలేనివి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
జాతీయ వైద్యుల దినోత్సవం డాక్టర్స్‌డే సందర్భంగా మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న గైనకాలజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనిధి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ కొప్పుల మురళి మాటాడుతూ .. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి వైద్యం ద్వారా పునర్జన్మను ప్రసాదించేది వైద్యులేనని , భద్రాచల ఏరియా వైద్యశాలలో ఒక్కరే స్త్రీ వైద్య నిపుణులు డా.శ్రీనిధి ప్రసవం కోసం వచ్చే గర్భిణీ మహిళలకు సరక్షితంగా ప్రసవం చేసి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా వైద్యం అందిస్తున్న గైనకాలజిస్టు డా.శ్రీనిధి సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రసవం కోసం



వచ్చే గర్భిణీ మహిళల సంఖ్య ఎక్కువగా ఉన్నా కూడా గైనకాలజిస్టు డా.శ్రీనిధి ఒక్కడే ఉన్న ఎంతో ఓపికతో ఈ ఏజెన్సీ ప్రాంత గర్భిణీ మహిళలకు సుఖ ప్రసవం చేసి తల్లిబిడ్డ కుటుంబాల్లో సంతోషం నింపుతారని అన్నారు. ఇటువంటి వైద్యులు మన ప్రాంత ప్రభుత్వ వైద్యశాలలో పనిచేయడం మనందరి అదృష్టం అని కొనియాడారు. మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురి, ట్రస్ట్ సభ్యులు చోళ్ల ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, శివ, బూరం నవీన్ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంలో వైద్యుల పాత్ర కీలకం

**-అమ్మ జన్మనిస్తే వైద్యులు పునఃర్జన్మనిస్తారు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక త్రో వైద్యుల కీలక పాత్ర పోషించి సంరక్షిస్తారని అందుకే అమ్మ జన్మదినస్తే వైద్యులు పునఃజన్మనిస్తారని చేయూత ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కే.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో డా.సాహితిని ఘనసన్మానించారు. ఈ సందర్భంగా కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. చుట్టుపక్కల గ్రామాల వారు బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చినప్పుడు డా.సాహితి వైద్యం అందిస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. అనంతరం డా.సాహితి మాట్డాఉతూ .. సేవా



కార్యక్రమాల్లో చేయూత ట్రస్ట్ చేస్తున్న కార్యక్రమాలు గొప్పవని వైద్యం, విద్య అంశాన్ని ఎన్నుకుని నిరుపేద కుటుంబాలకు అండగా ఉండడం చాలా సంతోషమన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, వైద్యశాఖ అధికారులు సోమ్లానాయక్, రవి, రమణమూర్తి, సడల దేవి, ట్రస్ట్ వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి,ట్రస్ట్ కుటుంబసభుయలు జక్కిరెడ్డి మల్లారెడ్డి, గాదె నర్సిరెడ్డి, శెనగ మల్లేశ్వరరావు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్ఏఈకు పదోన్నతి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
పంచాయతీరాజ్ ఏఈగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు పదోన్నతి పొందారు. ఈ పదోన్నతిలో భాగంగా భద్రాచలం డివిజన్ పంచాయతీరాజ్ డీఈగా బాధ్యతలు చేపట్టనున్నారు. నేటి వరకు మండలంలో విధులు నిర్వహించి పదోన్నతిపై బదిలీవెళ్తున్న ఆయనను పలువురు అధికారులు,



ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు అభినందించారు.



## డాక్టర్స్ డే వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 1 :**
మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంత్‌రావులను వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎస్ఐ

**పినపాక, జులై 01, ప్రభాతవార్త**



మండల పరిధిలోని వరద ముంపు ప్రభావిత గ్రామాలను స్థానిక ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య సోమవారం పరిశీలించారు. ముంపు గ్రామమైన భూపతిరావుపేట వద్ద గోదావరి పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు వరద వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అధికారుల సూచనలు, సలహాలు తప్పని సరిగా పాటించాలన్నారు. గోదావరి వరద ఉధృతంగా ఉన్నపుడు జాలర్లు చేపల వేటకు వెళ్ల వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటిడిఏ రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఐటిడిఏ పీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :**



పుట్టుకతోనే దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న చంటిపాపకు వైద్యం చేయించుకోవడానికి ఐటిడిఏ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంకు చెందిన మాలోత్ సౌమ్య తన బిడ్డ పుట్టుకతోనే దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుందని జిల్లా కలెక్టర్‌కు విన్నవించగా చంటిపాప వైద్యానికి సహాయం చేయాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఐటిడిఏ రిలీఫ్ ఫండ్ నుంచి రూ.25వేల చెక్కును అందించడం జరిగిందని అన్నారు. చంటిపాపకు సరైన వైద్యం చేయించాలని ఆమెకు పీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, పాప తల్లి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకం ప్రతి రైతుకు అందించాలి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంపై రైతుల యొక్కసూచనలు, సలహాల నిమిత్తం ప్రత్యేక మహాజన సభ సమావేశం సోమవారం సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశానికి జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుర్షీద్ వ్యవసాయ అధికారి (ఏడీఏ) తాతరావులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని రైతు నుంచి రైతు భరోసా పథకంపై అభిప్రాయాలు సేకరించి అట్టి అభిప్రాయాలను ప్రభుత్వంనకు పంపుతామని, కావున రైతులు రైతు భరోసా పథకంపై సూచనలు, సలహాలు తెలియజేయాలని కోరారు. రైతు భరోసా పథకంపై రైతుల సలహాలను రికార్డు చేసి ప్రభుత్వంనకు పంపుతామని, రైతుల యొక్క అభిప్రాయాలను గౌరవిస్తామని, అర్హత కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఆవుల నాగిరెడ్డి, మానిటరింగ్ అధికారి టీ.సుజాత, డీసీసీ బ్యాంకు బూర్గంపహాడ్ మేనేజర్ వసుమతి, మండల అగ్రికల్చర్ డైరెక్టర్ బొల్లు రవి, కోడి లింగయ్య, బత్తుల రామకొండారెడ్డి, కుందూరు పెద్దిరెడ్డి, తోకల అనిత, మేడ్గం రామిరెడ్డి, బోడ గోపినాధ్, ఉండేటి గోవర్ధన్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.